# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 350 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.23.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## ఢిల్లీ పర్యటనలో ఏపీ సీఎం చంద్రబాబు



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 22**

నేడు కేంద్రమంత్రులతో వరుస సమావేశాలు ఉ.10:30 గంటలకు సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై చర్చ ఉ.11:15 గంటలకు అర్జున్‌రామ్ మేఘ్వాల్‌తో సమావేశం కర్నూల్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై చర్చ మ.12 గంటలకు పీయూష్ గోయల్‌తో భేటీకానున్న చంద్రబాబు మ.1:40 గంటలకు అమిత్‌షాతో చంద్రబాబు సమావేశం మే2న అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపనకు రానున్నమోదీ పర్యటన ఏర్పాట్లపై అమిత్‌షాతో చర్చించనున్నచంద్రబాబు రాజ్యసభ స్థానానికి అభ్యర్థి ఎంపికపై చర్చించేఅవకాశం

## ఢిల్లీకి చేరుకున్న సీఎం చంద్రబాబు



**అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 22**

జన్మదిన వేడుకలు సందర్భంలో కుటుంబ సభ్యులతో కలిసి విదేశా లకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు సోమవారం అర్ధరాత్రి దేశరాజధాని ఢిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయంలో సీఎంకు కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్.. ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, కలిశెట్టి అప్పల నాయుడు.. పార్టీ సీనియర్ నేత కంభంపాటి రామ్మోహన్ రావు తదితరులు స్వాగతం పలికారు. రాత్రి ఢిల్లీలో బస చేసిన సీఎం చంద్రబాబు.. నేడు పలువురు కేంద్రమంత్రులతో భేటీ కానున్నారు.రాష్ట్ర అభివృద్ధి అంశాలతో పాటు రాజకీయ అంశాలు, కూటమి వ్యవహారాలపై కేంద్రమంత్రులతో ఏపీ సీఎం చంద్రబాబు చర్చలు జరపనున్నారు. ఏపీ రాజ్యసభ సీటు ఎవరికి కేటాయించాలనే దానిపై కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో కీలక మంత నాలు జరపనున్నారు. అమరావతి పునర్నిర్మా ణానికి శంకుస్థాపన కోసం ప్రధాని నరేంద్ర మోడీ వచ్చే నెల 2న అమరావతికి వస్తున్న నేపథ్యంలో.. అందుకోసం చేస్తున్న ఏర్పాట్ల గురించి కేంద్ర హెూం మంత్రికి సీఎం వివరించ నున్నట్లు సమాచారం. నేడు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్‌ను సీఎం కలవాలని నిర్ణయిం చుకున్నట్లు తెలుస్తోంది.

ఢిల్లీలో సీఎం చంద్రబాబు షెడ్యూల్


ఉదయం 10.30కి కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశం

ఉదయం 11.15 గంటలకు కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్‌తో భేటీ

మధ్యాహ్నం 12 గంటలకు కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశం

మధ్యాహ్నం 1.40కి అమిత్ షాతో భేటీ

## సూపర్ స్టార్ మహేష్ బాబుకు ఈడీ నోటీసులు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 22**

టాలీవుడ్ సూపర్ స్టార్ హీరో మహేష్ బాబుకి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ నోటీసులు జారీ చేసింది.. ఈనెల 27వ తేదీన హైదరాబాదులోని ఈడీ కార్యాలయం ఎదుట హాజరుకావాలని ఆదేశాలు ఇచ్చింది .. హైదరాబాద్ చెందిన సాయి సూర్య డెవలపర్స్ తో పాటు సురానా గ్రూపు కంపెనీ వ్యవహారంలో ఈడి నోటీసులు జారీ చేసినట్లు పేర్కొంది ..సాయి సూర్య డెవలపర్స్ కంపెనీ కోసం మహేష్ బాబు ప్రమోషన్ నిర్వహించాడు.. ఇందు కొరకు 5.9 కోట్ల రూపా యల డబ్బుని మహేష్ బాబు, తీసుకున్నట్లు సమాచారం. ఇందులో కొంత నగదు రూపంలో తీసుకోగా మరి కొంత ఆర్టిజిఎస్ రూపంలో ట్రాన్స్ఫర్ అయింది.. అయితే ఈ డబ్బులకు సంబంధించిన లావాదేవీలు సాయి సూర్య డెవలపర్స్ సురానా కంపెనీలో ఈ డి సోదాలు నిర్వహించిన ప్పుడు బయటపడింది .. సోదాలు దొరికిన పత్రాల ఆధారంగా మహేష్ బాబుకి ఈడి నోటీసులు ఇచ్చింది.. సాయి సూర్య డెవలపర్స్, సురానా కంపెనీలు పెద్ద మొత్తంలో వెంచర్ల పేరుతో డబ్బులు వసూలు చేసి ప్రజలను మోసం చేశారని ఆరోపణలు ఉన్నాయి.. ఈ మేరకు సైబరాబాద్ పోలీసులు గతంలోని సాయి సూర్య డెవలపర్స్ చైర్మన్ సతీష్ గుప్తను అరెస్టు చేశారు.. అదే మాదిరిగా సూరానా గ్రూపు పైన కూడా కేసు నమోదు చేశారు.. సైబరాబాద్ పోలీసులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈ డి విచారణ ప్రారంభించింది.. ఈ నేపథ్యంలోనే ఈనెల 16వ తేదీన ఈడి రెండు రోజులపాటు సాయి సూర్య డెవలపర్స్ , సూరన గ్రూపు లో సోదాలు నిర్వహించిన సంగతి పాఠకులకు తెలిసిందే.

## అప్పుడో లెక్క..! ఇప్పుడో లెక్క..!

### కలియుగంలో కామకేళి హవా..!
### ఎదురు ఎవరు వచ్చినా ప్రాణం గయా..!
### సంఘం కన్నా, సంసారం కన్నా ..కామమే కావలసిందా..?
### కలియుగ కామకేళి..! కన్నబంధాల కన్నా కామమే కీలకమా..?

**హనుమకొండ, నివాస్ న్యూస్ . ఏప్రిల్ 22:**



తెలంగాణలోని ములుగు జిల్లాలో చోటుచేసుకున్న ఓ ఘోర సంఘటన రాష్ట్రాన్ని ఉలిక్కిపడేలా చేసింది. పిన్ని చేతిలో అక్క కొడుకు ప్రాణాలు కోల్పోవడమే కాదు – రక్త సంబంధాలనే తాకట్టు పెట్టిన అక్రమ బంధం భయంకర నిజాన్ని బయటపెట్టింది.

వివరాల్లోకి వెళ్తే – వెంకటాపురం మండలానికి చెందిన, చిడెం సాయిప్రకాశ్ (30) అనే యువకుడు, తన సొంత పిన్ని అయిన నిర్మల పోలీసు కానిస్టేబుల్ అక్రమ సంబంధాన్ని పోలీసు ఉన్నతాధికారులకు నివేదించాడు. దీంతో ఆ సంబంధిత వ్యక్తి శ్రీనివాస్ సస్పెండ్ అయ్యాడు.

అయితే, దీన్ని తట్టుకోలేని నిర్మల కక్ష పెంచుకొని, కరీంనగర్ సుపారీ గ్యాంగ్‌ను ఆశ్రయించి, కూలంగి కుట్రతో సాయిని హత్య చేయించిందన్న ఆరోపణలు పోలీసుల దృష్టికి వచ్చాయి. ప్రస్తుతం ఈ కేసును ఎసీపీ కొత్త దేవేందర్ రెడ్డి నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు విచారిస్తున్నాయి.

బంధువు నడిచిన మార్గం– బహుకామంతో చీకటి గాధ..!

బుద్ధి మాయ, హృదయం రాయ – వెన్నుపోటు వేసిన రక్త బంధం..! రొమ్ము నిండిన దెయ్యమై – రోదింపజేసిన రక్త సంబంధం..!

ఈ సంఘటన ఆలోచన కలిగించాల్సినది. కామదృష్టి ఒక క్షణం మాత్రమే కనువిప్పు తెస్తుంది కానీ జీవితమంతా మానవత్వాన్ని మూసివేస్తుంది. విడిపోయిన కుటుంబ వ్యవస్థలు, నియంత్రణ లేని స్వేచ్ఛ, సామాజిక విలువల క్షీణత, సోషల్ మీడియా ప్రభావం వంటి అంశాలే ఈ అక్రమ బంధాలకు వేదికవుతున్నాయని మేధావులు హెచ్చరిస్తున్నారు.

సామాజిక సందేశం:

"పరస్త్రీపై పడే దృష్టి పరుల ప్రాణాలను బలిగొంటుంది కుటుంబాల నాశనానికి కారకమవుతుంది సమాజపు శపథమవుతుంది."

ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. పాఠశాలల నుండి పోలీస్ శిక్షణ కేంద్రాల వరకు "అక్రమ బంధాల ప్రభావం", "మానవీయత విలువలు", "నైతిక జీవన విధానం" పట్ల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. ప్రజల్లో చైతన్యం కలిగించే పోస్టర్లు, సమావేశాలు, ప్రచారాలు నిర్వహించాలి.

"కలియుగ కామమే కళ్ళు మూపిస్తుంది..!


మనిషిని పిశాచంగా మార్చుతోంది..! ఈ కామ భూతానికి అడ్డుకట్ట వేయాలి..! ప్రతి ఒక్కరూ మేల్కొనాలి!"లిలి

ఈ సంఘటన ఒక సంఘటన మాత్రమే కాదు సమాజంలో నీచం, కామాంధత, సంబంధాల విపరీత రూపానికి నిదర్శనం. ఇది ఒక వ్యక్తిగత సంఘటన కాదు – మానవ సంబంధాల పరాజయాన్ని సూచించే ఘోర సత్యం. అందుకే ఈ కథనం ప్రతి ఒక్కరికీ హెచ్చరికగా ఉండాలి.

మార్పు మనందరిదీ మానవత్వాన్ని కాపాడుకుందాం!

## రూ. 500 నోట్లతో జాగ్రత్తగా ఉండండి... మార్కెట్లో పెద్ద ఎత్తున నకిలీ కరెన్సీ, ఎలా గుర్తించాలంటే?

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్**



ఏప్రిల్ 22 చట్టాలు ఎంత కఠినంగా మారుతున్న, ఎంత టెక్నాలజీ పెరుగుతున్న నేరాలు మాత్రం తగ్గడం లేదు. ఒకవైపు సైబర్ నేరాల ద్వారా ప్రజల ఖాతాలను లూటీ చేస్తున్న కేటుగాళ్లు మరొకవైపు నకిలీ నోట్లతో మోసాలకు పాల్పడు తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో పెద్ద ఎత్తున నకిలీ రూ. 500 నోట్లు హల్చల్ చేస్తున్నాయి. ఈ మాట చెబుతోంది మరెవరో కాదు సాక్ష్యాత్తు కేంద్ర ప్రభుత్వం. ఇంతకీ ఈ నకిలీ నోట్లను ఎలా గుర్తించాలో ఇప్పుడు తెలుసుకుందాం.. సిద్ధిపేట జిల్లాకు చెందిన ఓ మహిళ.. స్థానికంగా మహిళా గ్రూప్ లీడర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తోంది. ఈ క్రమంలో ఇటీవల గ్రూప్ సభ్యుల నుంచి డబ్బులు వసూలు చేసి బ్యాంకులో డిపాజిట్ చేసేందుకు వెళ్లింది. అందులో నకిలీ రూ. 500 నోటును గుర్తించిన బ్యాంకు అధికారులు మందలించి, ఆ నోటును చించి పడేశారు. దీంతో సదరు గ్రూప్ లీడర్ ఆ రూ. 500 నష్టపోవాల్సి వచ్చింది. ఇలాంటి సంఘటనలు ఇటీవల తరచూ వెలుగులోకి వస్తున్నాయి. దేశంలో నకిలీ రూ. 500 నోట్ల సర్క్యులేషన్ పెరిగినట్లు అధికారులు గుర్తించారు. ఇందులో భాగంగానే కేంద్ర హెూం శాఖ ప్రజలను అలర్ట్ చేసింది. రూ.500 నోట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. సీబీఐ, సెబీ, ఎన్ఐఏ, ఎఫ్ఐయూ, డీఆర్ఐకి కూడా ఇదే విషయాన్ని చెబుతోంది. మార్కెట్లోకి కొత్తగా వస్తున్న నకిలీ నోట్ల ప్రింటింగ్‌ను కేటుగాళ్లు చాలా నాణ్యతతో చేస్తున్నారు. చాలావరకు ఒరిజినల్ నోటు లాగానే ఉంటున్నాయని, వాటిని గుర్తించడం కష్టంగా ఉందని అధికారులు చెబుతున్నారు. ఒరిజినల్ నోటులో ఉండే గుర్తులన్నీ ఉండేలా నకిలీ నోట్లను తయారు చేస్తున్నారు. దీంతో సామాన్యులు తేడాను గుర్తించడం అసాధ్యంగా మారుతోంది. నకిలీ నోట్లు మార్కెట్లోకి రావడం దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందులోనూ రూ. 500 వంటి పెద్ద నోట్లు మార్కెట్లోకి పెద్ద ఎత్తున వస్తే అది ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసే ప్రమాదం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నకిలీ నోటును ఇలా గుర్తించండి:

అయితే అన్నింటినీ పక్కాగా ఉండేలా చూసుకున్న కేటుగాళ్లు ఓ విషయంలో మాత్రం తప్పు చేశారని హెూం శాఖ తెలిపింది. నకిలీ నోట్లలో ఓ స్పెల్లింగ్ మిస్టేక్ ఉన్నట్లు గుర్తించారు. "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియ. అనే పదంలో తప్పు దొర్లిందని తెలిపింది. రిసర్వ్ అనే పదంలో "E' బదులు "A" పడిందని వెల్లడించింది. ఈ తేడాను గుర్తించడం ద్వారా మాత్రమే నకిలీ నోటును గుర్తించవచ్చని చెబుతున్నారు. అందుకే చేతులోకి రూ. 500 నోటు వచ్చిన వెంటనే దానిని ఒకసారి క్షుణ్ణంగా గమనించాలని అధికారులు చెబుతున్నారు.

## ఎయు బయోకెమిస్ట్రీ విభాగం నుంచి మొదటి పేటెంట్

విశాఖపట్నం :**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఆంధ్ర విశ్వవిద్యాలయం బయోకెమిస్ట్రీ విభాగం నుంచి మొట్టమొదటి పేటెంట్ మంజూరైంది. బయోకెమిస్ట్రీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అపరంజి పూసర్ల రూపొందించిన 'టైప్ 2 డయాబెటిస్ కోసం పోర్టబుల్ బయోసెన్సార్'కు పేటెంట్ లభించింది. ఆవిష్కరణతో పేటెంట్ సాధించిన డాక్టర్ అపరంజిని ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జిపి.రాజశేఖర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా అభివృద్ధి చేసిన సాంకేతికత, పురోగతిని కమర్షియలైజ్ చేసిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. రక్త నమూనా అవసరం లేకుండానే డయాబెటిస్, ఇతర సంక్రమణ రోగాలను తొందరగా గుర్తించే సాంకేతికతను డాక్టర్ అపరంజి అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నారు. ఆమె అభివృద్ధి చేసిన సాంకేతికత విధానం రోగులకు మరింత సౌకర్యవంతమైన, నొప్పిలేని ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. పేటెంట్ సాధించడం పట్ల అపరంజిని ఈ రంగంలో చేస్తున్న కృషిని బయోకెమిస్ట్రీ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.రాఘవరావు అభినందించారు. ప్రొఫెసర్లు ఎం.జగన్నాధరావు, కె.అచ్యుతరావు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషి అభినందనీయం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.150 పడకల ఆస్పత్రి స్థల ప్రొసీడింగ్స్ పూర్తి వైద్య శాఖ త్వరలోనే శరవేగంగా ఆస్పత్రి పనులు మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 916, 917 సర్వే నంబర్ లో 150పడకల ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించి అక్కడే నిర్మాణం చేపట్టాలని గత కొన్ని మాసాల నుండి ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి చేస్తున్న ప్రయత్నం కొలిక్కి వచ్చిందని.. అతి త్వరలో పనులు ప్రారంభించి, శరవేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. 150 పడకల ఆసుపత్రి నిర్ధారిత స్థలం.. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ పరిధిలోనిదని మక్తల్ పాలన చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక ప్రభుత్వ సంస్థకు సంబంధించినటువంటి ఆస్తి మరో ప్రభుత్వ సంస్థకు పదలాయింపు జరగడం ఇదే తొలిసారి అని , ఇందులో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషి ఎనలేనిదని కొనియాడారు. ప్రభుత్వపరంగా అన్ని అనుమతులతో కూడిన ప్రొసీడింగ్ ఉత్తర్వులు హెల్త్ డిపార్ట్మెంట్ సూపరెంటెంట్ కు అందించడం జరిగిందని, అతి త్వరలో 150 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు శరవేగంగా ప్రారంభించుకునేందుకు అన్ని విధాల పాలన పరమైన అనుమతులు రావడం పట్ల హర్ష వ్యక్తపరిచారు. అతి త్వరలో ఆసుపత్రి పనులు ప్రారంభించి, శరవేగంగా పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. మీడియా సమావేశంలో నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తా, చంద్రకాంత్ గౌడ్, బి .గణేష్ కుమార్, సాయి ఫైనాన్స్ శీను, ఏ. రవికుమార్, కట్ట వెంకటేష్, గాయత్రి అనిల్ కుమార్, హనుమంతు, జుట్ల అంజప్ప, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష తప్పినా అధైర్య పడొద్దు నిరాశ చెందొద్దు


**-నవభారత్ నిర్మాణ్ యువసేన అధ్యక్షుడు మెట్టు శ్రీధర్**



**పటాన్ చేరు: ఏప్రిల్ 22 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

నేడు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపిన నవభారత్ నిర్మాణ్ యువసేన అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ పరీక్షల్లో ఫేయిల్ అయిన విద్యార్థులెవరూ అధైర్యపడొద్దని నిరాశకు లోనై క్షణికావేశంలో ఎటువంటి తప్పుడునిర్ణయాలు తీసుకొవద్దని ఆయన పేర్కొన్నారు పరీక్ష తప్పినంత మాత్రాన జీవితం కోల్పోయినట్టు కాదని కొత్త అవకాశాలను సృష్టించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని మరియు తల్లిదండ్రులు వారివారి పిల్లలకు మనోధైర్యాన్ని ఇవ్వాలని మెట్టు శ్రీధర్ కోరడం జరిగింది. దేశభవిషత్ నిర్మాణంలో విద్యార్థులు యువతదే కీలక పాత్ర అని చిన్న చిన్న కారణాలతో వారు జీవితాన్ని చాలించి తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలించడం చాలా భాధాకరమని మెట్టు శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు పరీక్షల్లో ఫెయిలైనా జీవితంలో విజయం సాధించిన వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని మెట్టుశ్రీధర్ పేర్కొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మెరిసినా కున్ని గ్రామానికి చెందిన మౌనిక



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండలం కున్ని గ్రామం ఇంటర్మీడియట్ ఫలితాల్లో కృష్ణ మండలం కున్ని గ్రామానికి చెందిన విద్యార్థిని సత్తా చాటింది మహబూబ్నగర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతున్న టీ మౌనిక 982/1000 మార్కులు సాధించింది ఉపాధ్యాయుల సహకారంతో విజయం సాధించానని విద్యార్థిని తెలిపింది భవిష్యత్తులో డాక్టర్ అయి పేదలకు సేవ చేయడమే తన లక్ష్యమని చెప్పుకొచ్చింది.

# ఎంపీపీఎస్ గోలపల్లిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**

మక్తల్ మండలంలోని గోలపల్లి మండల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం అంగరంగ వైభవంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు జరిగాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి అనిల్ గౌడ్ ఐదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు తమ చేతుల మీదుగా మార్కుల పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ అనిల్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సైతం అత్యుత్తమమైన, నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని తెలిపారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు, మెరుగైన బోధనా పద్ధతులు అందుబాటులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ ప్రాథమిక పాఠశాల చైర్మన్, సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు కే శ్రీకాంత్, ఇందిర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల గ్రాడ్యుయేషన్ పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# పుడమి తల్లినీ రక్షించుకుందాం జీవ జాతులను కాపాడుకుందాం: హెచ్ ఎం డాక్టర్ షేక్ మీరా హుస్సేన్



**నివాస్ న్యూస్ మణుగూరు**

ప్రపంచ ధరిత్రి దినోత్సవం (ఏప్రిల్ 22 ) 55వ వార్షికోత్సావం సందర్భంగా పుడమి తల్లినీ రక్షించు కొందాం జీవ జాతులను కాపాడుకుందాం అనే నినాదంతో ప్రాథమికోన్నత పాఠశాల కూనవరం హెచ్ ఎం డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ పాఠశాల ఉపాధిని ఉపాధ్యాయులు విద్యార్థుల తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పునరుత్పాదక శక్తి తోనే వాతావరణ మార్పులు కట్టడి చేయగలం అని,భూగోళాన్ని అగ్ని గోళంగా మారకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో సామాజిక బాధ్యతతో మొక్కలను నాటడం అలవాటు చేసుకోవాలి అని అన్నారు. పిల్లలకు ఆస్తులతోపాటు మంచి వాతావరణం ఇవ్వాలంటే మొక్కలు నాటాలని సూచించారు. భూమిని ప్రేమించండి! స్థిరంగా జీవించండి అని అన్నారు. భవిష్యత్ తరాల కోసం మనం అందరం భూమిని కాపాడుకోవాలని అని అన్నారు.విద్యార్థులు బాల్యం నుంచే విత్త నాలు సేకరించి,విత్తాలి అని, మొక్కలను నాటాలని అన్నారు.ఎకో క్లబ్ ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు విత్తనాలు సేకరిస్తున్నామని అన్నారు. అనంతరం విద్యార్థుల చేత మొక్కలను నాటించారు.ధరిత్రి దినోత్సవం ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ కే.సారయ్య,రుక్మిణి,సరిత, రఘు మోహన్ రావు, రేగ జయలక్ష్మి,అనిత,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజా సమస్యల పరిష్కారంలో మాజీ కౌన్సిలర్, సౌత్ సెంట్రల్ రైల్వే డి.ఆర్. యు.సి.సి. మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి.



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 23వ,వార్డ్ కూలీ లైన్ లో 12 కరెంట్ పోల్స్, కరెంట్ తీగలు నిర్మాణంకు కృషి చేసిన మాజీ కౌన్సిలర్, సౌత్ సెంట్రల్ రైల్వే డి.ఆర్.యు.సి.సి. మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి.వేసవి కాలంలో 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరా చేయాలని మాజీ కౌన్సిలర్,సౌత్ సెంట్రల్ రైల్వే డి.ఆర్.యు.సి.సి. మెంబర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. 23 వార్డ్ కూలీ లైన్ లో డాక్టర్ నాగరాజు హాస్పిటల్ వెనుక ఉన్న కుమ్మరి వాడలో మరియు డాక్టర్ రామకృష్ణ హాస్పిటల్ కుప్పాల మల్లమ్మ లైన్ లో త్రీ పేస్ కరెంటు, లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని తాను గతంలో విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించగా నిధులు కేటాయించి పనులు మంజూరు చేయడం జరిగిందని అవి ఇంతవరకు నిర్మాణం కాలేదని తక్షణం త్రీఫేస్ కరెంట్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించి లో వోల్టేజి సమస్య లేకుండా చూడాలని, తీవ్ర ఎండాకాలం దృశ్య 24 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్తు ప్రజలకు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు,లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ,మరియు వార్డు పెద్దలు కత్తెర రవీందర్, మోహన్ రావు,గూడెం కృష్ణ, ఎం.బుచ్చి రాములు,ఆకుల నరసయ్య,వెంకట్,ఫైజుద్దీన్, పురుషోత్తం,శ్రీనివాస్, శేఖర్,గౌస్,కుంట రవీందర్, సలీం,కాసిం,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# పరకాల డిపోకు సాల్మన్ రాజు కరీంనగర్ జోన్ ఈడి మరియు వరంగల్ ఆర్ఎం డిప్యూటీ ఆర్ ఎం ప్రగతి చక్ర....





హనుమకొండ జిల్లా పరకాల ఏప్రిల్ 22 నివాస్ న్యూస్ ప్రతినిధి:- పరకాల డిపోకు సల్మాన్ రాజు కరీంనగర్ జోన్ ఈడి వరంగల్ ఆర్ఎం డ్యూటీ ఆర్ ఎం ఈరోజు పురస్కారాల సందర్భంగా పరకాల డిపోకు విచ్చేసినారు,ఈ సందర్భంగా కరీంనగర్ జోన్ ఈడి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి క్రమశిక్షణ కలిగి ఉండి డిపోఅభివృద్ధిలో భాగస్వామి కావాలని కోరుకున్నారు, మరియు అదేవిధంగా వరంగల్ ఆర్ఎం యొక్క పర్ఫామెన్స్ ను కొని యాడినారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ వారు ప్రెసిడెంట్ ఎల్ గోవర్ధన్ నాయక్, సెక్రెటరీ ఈ.ఆర్ ప్రసాద్, చీఫ్ అడ్వైజర్ సూరయ్య, మరియు ట్రెజరీ ఎం సునీత కరీంనగర్ జోన్ ఈడి ని.ఆర్ఎం ని డిప్యూటీ ఆర్మీలను సత్కరించారు.

వారు ఇచ్చిన సూచనలను మా యొక్క ప్రతి ఉద్యోగికి చెర వేసి డిపో అభివృద్ధి లో ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ కోరడమైనది ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రవిచంద్ర ఎం. ఎఫ్ రాజశ్రీ మరియు ఎస్టిఐ కృష్ణకుమారి, తదితర కరీంనగర్ జోన్ అధికారులు పాల్గొన్నారు

# నారాయణఖేడ్ లో డాక్టర్ హట్కర్ లలిత డాక్టర్ తనూజ ఆధ్వర్యంలో ఫ్రీ ఫెర్టిలిటీ హెల్త్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది








నారాయణఖేడ్ ఏప్రిల్ 22 నివాస్ న్యూస్ ప్రతినిధి:- నారాయణఖేడ్ ఏప్రిల్ 22 తేదీ రోజు శ్రీ మహాలక్ష్మి హాస్పిటల్ డాక్టర్ లలిత హట్కర్( ఎం ఎస్ )(ఓ డి జి) మరియు డాక్టర్ తనూజ ఆధ్వర్యంలో ఫ్రీ ఫెర్టిలిటీ హెల్త్ క్యాంప్ నారాయణఖేడ్ లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు హాస్పటల్ లో డాక్టర్ లలిత డాక్టర్ తనూజ తో పాటు నర్సులు మేనేజ్మెంట్ రిసెప్షన్లు మొదలైన వారు ఈ హెల్త్ క్యాంప్ లో పాల్గొనడం జరిగింది ఈరోజు హెల్త్ క్యాంప్ లో జనాలు ఎక్కువ మంది రావడంతో ఓపికతో అందర్నీ చూసి పేషంట్ ను పరీక్షలు చేయించి మందులు ఇలా వాడాలో వివరించి చెప్పి పేషంట్ల మనలను పొందిన డాక్టర్ హట్కర్ లలిత (ఎం ఎస్) ( ఓ డి జి) డాక్టర్ లలిత హాస్పిటల్ సంగారెడ్డి శంకర్ పల్లి రోజు చూడబడును మీ డాక్టర్ లలిత

# ఇంటర్మీడియట్ ఫలితాలలో వైబ్రంట్ అకాడమి ప్రభంజనం



KOTA - RAJASTHAN INDIA'S TOP IIT - JEE / NEET COACHING INSTITUTE

VIBRANT ACADEMY (India) Pvt. Ltd.

Believe in Excellence

NAKKALAGUTTA, HANAMKONDA.

Date : 22.04.2025

**ఇంటర్మిడియట్ ఫలితాలలో వైబ్రంట్ అకాడమి ప్రభంజనం**

మార్చి-2025 ఇంటర్‌మిడియట్ ఫలితాలలో వైబ్రంట్ అకాడమి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని వైబ్రంట్ అకాడామి చైర్మన్ సిరంగి శ్రీనివాస్ , డైరెక్టర్ సిహెచ్ రాజేందర్‌రెడ్డి గార్లు సంయుక్తంగా తెలియజేశారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేద విద్యార్థుల కోసం కోటా రాజస్థాన్ వారి వైబ్రంట్ అకాడమిని వరంగల్‌లో స్థాపించడం జరిగిందని తెలియజేస్తూ మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్రం విడుదల చేసిన మార్చి-2025 ఇంటర్‌మిడియట్ ఫలితాలలో వైబ్రంట్ అకాడమి విద్యార్థులు అత్యధికంగా ప్రథమ ఫలితాలు సాధించారని, ఇలాంటి ఫలితాలు అకాడమి స్థాపించిన మొదటి సంవత్సరంలోనే సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

వైబ్రంట్ అకాడమి మొదటి నుండి జేఇఇ మేయిన్స్, అడ్వాన్స్, నీట్ మరియు ఇంటర్‌మిడియట్ లలో అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్‌లో అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడిమిక్ ప్రోగ్రామింగ్ మరియు ప్రణాళికల ద్వారా అద్భుతమైన అణిముత్యాలుగా తయారుచేసి రాష్ట్ర స్థాయిలోనే అత్యధికమైన ప్రథమ ఫలితాలు ఇంటర్‌మిడియట్‌లో సాధించడం జరిగిందని తెలిపారు. తదనంతరం ఎమ్.పి.సి. లో వి సాయిచంద్ర (467 మార్కులు), ఎన్ నిహాల్ (467 మార్కులు), పి. శ్రీ మహార్ష (467 మార్కులు), జి. జాహ్నవి (466 మార్కులు), ఎమ్. రామ్‌చరణ్ (466 మార్కులు), ఎమ్. కార్తీక్‌రెడ్డి (466 మార్కులు) మరియు బై.పి.సి. లో బి. వినాయక్(435 మార్కులు), ఎ. హర్షిత (431 మార్కులు), కే. సాయి (431 మార్కులు) సాధించిన విద్యార్థులను అభినందించారు. అలాగే వీరితో పాటుగా 85 మంది విద్యార్థులు ఎమ్.పి.సి.లో 400 మార్కులకు పైగా, బై.పి.సి.లో 15 మంది విద్యార్థులు 350 మార్కులకు పైగా సాధించారని తెలిపారు.

అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ , యోగా మరియు మోటివేషన్‌తో మామూలు విద్యార్థులను కూడా మెరికలు తిరిగిన విద్యార్థులుగా తీర్చి దిద్దడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపైన వ్యక్తిగతమైన శ్రద్ధ తీసుకోవడం వలనే ఈ ఫలితాలు సాధించారని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వైబ్రంట్ అకాడామి ప్రిన్సిపాల్ టి. శేషుకుమార్, అడ్మినిస్ట్రేషన్ హెడ్ జి. రఘుపతి, కోఆర్డినేటర్ రామ్ గుమ్మడి, అధ్యాపక బృందం మరియు బోదనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిహెచ్ రాజేందర్‌రెడ్డి
VIBRANT ACDEMY
Hanamkonda Centre



హనుమకొండ జిల్లా ఏప్రిల్, 22 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ఇంటర్మీడియట్ ఫలితాలలో వైబ్రంట్ అకాడమి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని వైబ్రెంట్ అకాడమి చైర్మన్ సిరంగి శ్రీనివాస్, డైరెక్టర్ సిహెచ్ రాజేందర్రెడ్డి సంయుక్తంగా తెలియజేశారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ రాజేందర్రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేద విద్యార్థుల కోసం కోటా రాజస్థాన్ వారి వైబ్రంట్ అకాడమిని వరంగల్లో స్థాపించడం జరిగిందని తెలియజేస్తూ మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్రం విడుదల చేసిన మార్చి-2025 ఇంటర్మీడియట్ ఫలితాలలో వైబ్రంట్ అకాడమి విద్యార్థులు అత్యధికంగా ప్రథమ ఫలితాలు సాధించారని, ఇలాంటి ఫలితాలు అకాడమి స్థాపించిన మొదటి సంవత్సరంలోనే సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.వైబ్రెంట్ అకాడమీ మొదటి నుండి జేఇఇ మేయిన్స్, అడ్వాన్స్, నీట్ , ఇంటర్మీడియట్ లలో అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్లో అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడిమిక్ ప్రోగ్రామింగ్ మరియు ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి రాష్ట్ర స్థాయిలోనే అత్యధికమైన ప్రథమ ఫలితాలు ఇంటర్మీడియట్ సాధించడం జరిగిందని తెలిపారు. తదనంతరం ఎమ్.పి.సి. లో వి సాయిచంద్ర (467 మార్కులు), ఎన్ నిహాల్ (467 మార్కులు), పి. శ్రీ మహార్ష (467 మార్కులు), జి. జాహ్నవి (466 మార్కులు), ఎమ్. రామ్చరణ్ (466 మార్కులు), ఎమ్. కార్తీక్ రెడ్డి (466 మార్కులు) మరియు బై.పి.సి. లో బి. వినాయక్(435 మార్కులు), ఎ. హర్షిత (431 మార్కులు), కే. సాయి (431 మార్కులు) సాధించిన విద్యార్థులను అభినందించారు. అలాగే వీరితో పాటుగా 85 మంది విద్యార్థులు ఎమ్.పి.సి.లో 400 మార్కులకు పైగా, బై.పి.సి.లో 15 మంది విద్యార్థులు 350 మార్కులకు పైగా సాధించారని తెలిపారు.అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ, యోగా , మోటివేషన్ మామూలు విద్యార్థులను కూడా మెరికలు తిరిగిన విద్యార్థులుగా తీర్చి దిద్దడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపైన వ్యక్తిగతమైన శ్రద్ధ తీసుకోవడం వలనే ఈ ఫలితాలు సాధించారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైబ్రెంట్ అకాడామి ప్రిన్సిపాల్ టి. శేషుకుమార్, అడ్మినిస్ట్రేషన్ హెడ్ జి, రఘుపతి, కోఆర్డినేటర్ రామ్ గుమ్మడి, అధ్యాపక బృందం మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇఎపి సెట్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

కాకినాడ : **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎపిఇఎపి సెట్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎపిఇఎపి సెట్–2025 ఛైర్మన్, జెఎన్‌టియుకె విసి ప్రొ సిఎస్ఆర్‌కె.ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎపిఇఎపి సెట్ ప్రవేశ పరీక్షకు ఇప్పటివరకు 3,41,355 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

# మక్తల్ లో కార్డెన్ సర్చ్ నిర్వహించిన పోలీసులు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో సోమవారం డిఎస్పీ లింగయ్య ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు డీఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కార్డెన్ సర్చ్ నిర్వహించామని చెప్పారు అపరిచితులకు ఇల్లు అద్దెకు ఇవ్వకూడదని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు


# అందరి చూపు గిరిజన మ్యూజియం వైపు... రోజు రోజుకి తిరుగుతున్న పర్యాటకుల తాకిడి



**నివాస్ న్యూస్ భద్రాచలం**

గిరిజన మ్యూజియమును సందర్శించే పర్యాటకులు సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. అందులో గిరిజన కళఖండాలె కాదు..మంచి సేంద్రీయ వంటకాలతో పుష్టికరమైన గిరిజన వంటకాలను అందించడానికి స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో ఆదివాసి సాంప్రదాయ వంటకాలు, డ్రాగన్ ఫ్రూట్,పాయింట్ ద్వారా పర్యాటకులు వివిధ తినుబండారాలు కొనుగోలు చేసి వాటి యొక్క రుచిని ఆస్వాదిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు ప్రాజెక్ట్ అధికారి ప్రధానోపాధ్యాయ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఉద్యోగులు గిరిజన మ్యూజియంను సందర్శించారు. అందులో భాగంగా ఇల్లందు మండలం చెన్నంగలగడ్డ హెచ్ఎం నామనాయక్ మరియు ఉప్పుసాక భీమాజయ్ సందర్శించారు. అక్కడ వాతావరణం చూసి మంత్రముగ్ధులయ్యారు. ప్రాజెక్ట్ అధికారి విశాల హృదయంతో నిర్మించిన మ్యూజియం పర్యాటకులకు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉందని అది చూస్తున్నంత సేపు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తొచ్చాయని నామ నాయక్, భీమాజయ్ అన్నారు. ఈ సందర్భంగా గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయిలో ఆణిముత్యంలా మెరిసిన నవ్య శ్రీ.




**నివాస్ న్యూస్ పాల్వంచ**

మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన పాల్వంచ వాసి టి.నవ్య శ్రీ. 468/470 మాకు సాధించి రాష్ట్ర స్థాయిలో ఆణిముత్యంలా మెరిసింది. ఈ సందర్భంగా పాల్వంచలోని తమ నివాస కుటుంబ సభ్యులతో ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా వెంకట రమణ వేణు దంపతులు, ఐక్య తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారుతి రత్న,జిల్లా అధ్యక్షులు బాలునాయక్, టి.శ్రీనివాస్ తదితరులు అభినందన తెలిపారు

# బాబు క్యాంప్ లో 23వ తేదీన శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**నివాస్ న్యూస్ చుంచుపల్లి**

భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం,హరి హర క్షేత్రం (శివాలయం), బాబు క్యాంపు,చుంచుపల్లి మండలం నందు అత్యంత వైభవోపేతంగా నిర్వహించుచున్న బ్రహ్మోత్సవాల వేడుక ఈ నెల ఏప్రిల్ 21వ తేదీ 22వ తేదీ కార్యక్రమాలు పూర్తి అయినవి. ఈ మేరకు 23వ తేదీ న శ్రీవెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించనున్నారు. భక్తులందరూ సకాలంలో విచ్చేసి వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులు పొందాలని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ మరియు ప్రధాన అర్చకులు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి ఆర్ పాటీలతో ఏపీ ముఖ్యమంత్రి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 22**

కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీ.ఆర్.పాటిల్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు పెమ్మసాని చంద్రశేఖర్ , ఎంపీలు హాజరయ్యారు.

# విజయసాయి రెడ్డి రాజీనామా తో ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి ఆంధ్రప్రదేశ్ నుండి రాజ్యసభకు వెళ్లనున్న తమిళనాడు బీజేపీ నేత అన్నామలై



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 22**

ఇవాళ అమిత్‌షాతో చంద్రబాబు భేటీలో నిర్ణయం పార్టీ తరపున అభ్యర్థిని నిలబెట్టాలనుకుంటున్నట్లు చంద్రబాబుకి తెలిపిన అమిత్‌షా బీజేపీ నిలబెట్టే అభ్యర్థికి మద్దతు తెలిపిన చంద్రబాబు అన్నామలైని అభ్యర్థిగా నిలపబోతున్నట్టు తెలిపిన అమిత్‌షా త్వరలో జరగబోయే కేంద్రమంత్రి వర్గ విస్తరణలో అన్నామలైకు చోటు లభిస్తుందని ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రచారం

# జమ్ముకశ్మీర్‌లో టూరిస్టుల మీద ఉగ్రవాదుల కాల్పులు ఒకరు మృతి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 22**

పహెల్‌గామ్‌లో టూరిస్టులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులు ఒకరు మృతి, 10 మందికి బుల్లెట్ గాయాలు, ఆస్పత్రికి తరలింపు ఉగ్రదాడి జరిగిన ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న భద్రతా బలగాలు.

# టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ వీరయ్యచౌదరి దారుణ హత్య



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 22**

ఒంగోలు బైపాస్ రోడ్‌లోని తన కార్యాలయంలో వీరయ్యచౌదరిపై కత్తులతో దాడి చేసిన దుండగులు – ఘటనాస్థలికి చేరుకున్న ఎస్పీ దామోదర్

# న్యాయవ్యవస్థపై ప్రతీరోజు దాడి జరుగుతోంది సుప్రీంకోర్టు జస్టిస్ సూర్యకాంత్ మిశ్రా



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 22**

భారత రాష్ట్రపతి, గవర్నర్లు వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను క్లియర్ చేయాలంటూ భారత అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. సుప్రీం కోర్టు తీసుకున్న ఈ నిర్ణయంపై బీజేపీ పార్టీ నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, బీజేపీ ఎంపీ నిశికాంత్ ధూబే సుప్రీం కోర్టు నిర్ణయంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు జస్టిస్ సూర్య కాంత్ స్పందించారు. "తామేమీ బాధపడటం లేదు.. ప్రతీ రోజు న్యాయ వ్యవస్థపై దాడి జరుగుతూనే ఉంది" అని అన్నారు. కాగా నిన్న ఓ కేసు విషయంలో కాబోయే చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్.. "శాసన,కార్యనిర్వహాక వ్యవస్థల్లో జోక్యం చేసుకుంటున్నామని మేము ఆరోపణలు ఎదుర్కొంటున్నాము" అని అన్నారు. తాజాగా ఢిల్లీలో జరిగిన ఓ ఈవెంట్‌లో జగదీప్ ధన్ ఖడ్ మాట్లాడుతూ.. "ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులే రాజ్యాంగానికి మాస్టర్లు. ల వాళ్లకంటే పై స్థాయి వారు ఎవరూ లేరు" అని అన్నారు. ఆర్టికల్ 142 విషయంలోనూ భారత అత్యున్నత న్యాయ స్థానంపై మండిపడ్డారు.

# వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసును పునర్విచారించాలని విశ్రాంత ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.




**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 22**

సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం జి.మామిడాడలోని సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. వారిని వెంటపెట్టుకుని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్‌ను, జిల్లా ఎస్పీ బింధుమాధవ్‌ను కలిశారు. అనంతరం ఏబీవీ మీడియాతో మాట్లాడారు. 'వైసీపీ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన ఈ కేసులో జరిగినంత లోపభూయిష్టమైన దర్యాప్తును నా ఉద్యోగ జీవితంలో ఎప్పుడూ చూడలేదు. 2022 మే 20న జరిగిన ఈ హత్య కేసును అప్పటి జగన్ సర్కారు నీరుగార్చింది. అత్యంత నీచమైన, అమానవీయమైన ఈ కేసులో ముఖ్యమైన నిందితుడిగా ఉన్న అనంతబాబును కాపాడేందుకు నాడు ప్రభుత్వంలో ఉన్న అన్ని వ్యవస్థలూ ఎన్నో అడ్డదారులు తొక్కాయి. వారు వేసిన కాగితాలు, రాసిన పంచనామాలు చూస్తే ట్రైనింగ్‌లో ఉన్న పోలీసు అధికారికైనా అది తెలిసిపోతుంది. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో పోలీసు వ్యవస్థ మొత్తాన్ని మేనేజ్ చేసింది ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, అనుచరులు, నాయకులే. ఆయన, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు, వ్యాపార భాగస్వాములు చేస్తున్న బియ్యం దోపిడీ కేసులో ఇంతవరకు పురోగతి కనిపించడం లేదు. ఆ కేసును కూడా త్వరితగతిన విచారించాలి. సాక్ష్యాలను సేకరించి, రాత్రికి రాత్రి కోటీశ్వరులుగా మారిన వారి నుంచి డబ్బంతా రాబట్టాలి. సుబ్రహ్మణ్యం కుటుంబానికి చట్ట ప్రకారం అందాల్సిన నష్టపరిహారం, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుంచి అందాల్సిన పింఛన్ సొమ్ము త్వరితగతిన అందేలా చూడాలని, హతుడు తమ్ముడికి ఉద్యోగం కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరాం' అని ఏబీవీ తెలిపారు.

# గూగుల్‌లో వెతికి మరీ కర్ణాటక మాజీ డీజీపీని హత్య చేసిన భార్య, కూతురు.

**హైదరాబాద్ నివాస్ ఏప్రిల్ 22**

హత్యకు 5 రోజుల ముందు నుండే మనిషికి ఎక్కడ నరాలు తెగితే చనిపోతాడో గూగుల్‌లో వెతికిన ఓం ప్రకాశ్ భార్య పల్లవి. ఓం ప్రకాశ్‌ను చంపేశాక దుర్మార్గుడిని చంపేశా అంటూ వాట్సాప్ లో పలువురికి మెసేజ్ చేసిన పల్లవి.. ఓం ప్రకాశ్ తనను, తన కూతురిని హింసించాడని, తమను ఒక గదిలో బంధించి ఉంచాడని పోలీసుల విచారణలో తెలిపిన పల్లవి ఓం ప్రకాశ్ తన కొడుకుతో, తన చెల్లితో ఎక్కువగా ఉండేవాడని.. దండేలి వద్ద ఉన్న 17 ఎకరాల భూమిని కూడా కొడుకు, చెల్లికి చేయాలని అనుకున్నాడని తెలిపిన



భార్య..తమను తీవ్రంగా హింసించడం, ఆస్తిలో వాటా ఇవ్వకపోవడంతో మాజీ డీజీపీ ఓం ప్రకాశ్‌ను హత్య చేసిన భార్య పల్లవి, కూతురు కృతి.

# సేవా రహదారిపై అనవసర బారికేడ్లు

## ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

## ప్రశ్నించిన కార్పొరేటర్ తో నేవల్ అధికారులు వాగ్వాదం

గాజువాక, నివాస్ న్యూస్. ఏప్రిల్ 22. మల్కాపురం పారిశ్రామిక ప్రాంతం కళ్యాణి హాస్పిటల్ వద్ద గల సేవా రహదారిపై నేవల్ అధికారులు అనధికారికంగా సుమారు ఆసుపత్రికి 500 మీటర్ల పొడవున బారికేడ్లు అమర్చడంతో అక్కడ రహదారి కుదించుకుపోయింది. దీంతో అటువైపు రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం స్థానిక (40వ వార్డు) కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు తన ద్విచక్ర వాహనంపై అటు వెళ్తుండగా కళ్యాణి ఆసుపత్రి వద్దకు వచ్చేసరికి ఆసుపత్రి వద్ద తమ బంధువులు కనిపించడంతో తన ద్విచక్ర వాహనంపైనే ఉండి వారితో మాట్లాడుతుండగా అక్కడికి నేవల్ అధికారులు వచ్చి కార్పొరేటర్ జీఎన్నార్ తో దురుసుగా ప్రవర్తించారు. దీనిపై




సదరు కార్పొరేటర్ విలేకర్లతో మాట్లాడుతూ ఈ రహదారి జీవీఎంసీకి సంబంధించిందని ఈ రహదారిపై అనధికారికంగా ఎటువంటి బారికేడ్లు పెట్టరాదని ఈ విషయాన్ని జోనల్ కమీషనర్ తో పాటు జీవీఎంసీ ఇన్ ఛార్జ్ కమీషనర్ జిల్లా కలెక్టర్ హరీంధ్ర ప్రసాద్ దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు తెలిపారు.



# పేద పిల్లలకు విద్యను దూరం చేయొద్దు

యు.కొత్తపల్లి :**నివాస్ న్యూస్ ప్రతినిధి** విద్యారంగంలో సంస్క రణల పేరుతో ఉన్న పాఠశాలలను మూసివేసి పేద పిల్లలను విద్యకు దూరం చేయొద్దని సిపిఎం మండల కార్యదర్శి గుర్రాల అప్పారెడ్డి అన్నారు. మండలంలోని పొన్నాడ గ్రామంలో ఎస్సి పేటలో ఉన్న ఏకైక పాఠశాలను మూసివేసి మోడల్ స్కూల్ పేరుతో కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలల్లో చేరాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీనిని నిరసి స్తూ మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో విద్యా ర్థులు, తల్లిదండ్రులు మా బడి మూసి వేయవద్దు అనే నినాదంతో పాఠశాల ఆవరణలో ధర్నా చేశా రు. ఈ సందర్భంగా గుర్రాల అప్పారెడ్డి మాట్లా డుతూ ప్రస్తుతం ఉన్న పాఠశాలలను మూసివేసి కిలోమీటర్ దూరంలో ఉన్న పాఠశాలకు వెళ్ళమ నడం దారుణమని అన్నారు చిన్నపిల్లలు అంత దూరం వెళ్లాలంటే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఈ ప్రక్రియ వల్ల పిల్లలు విద్యకు దూరం అయ్యే అవకాశం ఉందన్నారు. గత సిఎం జగన్మోహన్ రెడ్డి మోడల్ స్కూల్ పేరుతో పాఠశాలలను విలీ నం చేస్తే, ప్రస్తుత సిఎం చంద్రబాబు నాయుడు పేద పిల్లలను విద్యకు దూరం చేసేలా పాఠశాల లను మూసివేస్తున్నారని దుయ్యబట్టారు. ఎస్సి పేటలో ఉన్న పాఠశాలను యథావిధిగా కొనసాగిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీనివాసరావు, సురేఖ, మంగరత్నం, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఐపీఎస్ పీఎస్ఆర్ ఆంజనేయులును అరెస్ట్ చేసిన ఆంధ్రప్రదేశ్ సిఐడి



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 22

వైసీపీ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ చీఫ్ గా ఉన్న పీఎస్ఆర్ ఆంజనేయులు హైదరాబాద్ లో అదుపులోకి తీసుకుని ఏపీ కి తరలిస్తున్న సీఐడీ అధికారులు ముంబై నటి జెత్వానీ వేధింపుల కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్

## నేడు విజయవాడ నోవాటెల్ లో విద్యుత్ శాఖ మంత్రుల సమావేశం.



విజయవాడ నివాస్ న్యూస్ ఏప్రిల్ 22

విద్యుత్ రంగ సంస్కరణలపై విద్యుత్ శాఖ మంత్రుల సమావేశం. కేంద్ర విద్యుత్ మంత్రి శ్రీపాద యశోద్ నాయక్ అధ్యక్షతన సమావేశం. విద్యుత్ శాఖ మంత్రుల సమావేశానికి హాజరుకానున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ . ఏపీతో పాటు సమావేశానికి యూపీ, రాజస్థాన్, తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రులు. తొలిసారి విద్యుత్ శాఖ మంత్రుల సమావేశానికి ఆతిథ్యమిస్తున్న ఆంధ్రప్రదేశ్.

## టీచర్‌ని చెప్పుతో కొట్టిన విద్యార్థిని



విజయనగరం నివాస్ న్యూస్ ఏప్రిల్ 22

టీచర్ రాజీనామా విజయనగరం - రఘు ఇంజనీరింగ్ కళాశాలలో ఫోన్ తీసుకొని ఇవ్వలేదని టీచర్‌ని బూతులు తిడుతూ చెప్పుతో కొట్టిన విద్యార్థిని ఆ వీడియో రాష్ట్రం అంతా వైరల్ కావడంతో మనస్తాపం చెంది మహిళా ప్యాకల్టీ రాజీనామా.. తోటి ప్యాకల్టీలు వారించినప్పటికి తన రాజీనామా పత్రాన్ని మేనేజ్మెంట్ కు అందించినట్లు తెలిసింది రఘు విద్యా సంస్థల చైర్మన్ రఘు ప్యాకల్టీలతో సమావేశమైనట్టు తెలిసింది కాగా విద్యార్థిని తల్లిదండ్రులను కళాశాలకు రావాలని సమాచారం అందించినా ఇప్పటి వరకు కళాశాలకు రాకపోవడం గమనార్హం.

## వైసీపీ నాయకురాలికి 14 రోజులు రిమాండ్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 22

ఆంధ్రప్రదేశ్ వైసీపీ నాయకురాలు పాలేటి కృష్ణవేణికి 14 రోజులు రిమాండ్ విధించారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు మార్ఫింగ్ ఫొటోలను పోస్ట్ చేయడంపై గతంలో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. పీటీ వారెంట్‌పై మంగళవారం ఆమెను కోర్టుకు తీసుకొచ్చారు. ప్రస్తుతం గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న కృష్ణవేణికి నరసరావుపేట కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది.

## బీసీ గురుకుల జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలు


### నోటిఫికేషన్ విడుదల నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 22

పదో తరగతి మార్కుల ఆధారంగా సీట్ల కేటాయింపు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు వెల్లడి హైదరాబాద్ బీసీ గురుకుల జూనియర్ కాలేజీల్లో మొదటి సంవత్సరం ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడింది. పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవాలని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి వచ్చేనెల 12వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా సీట్ల కేటాయింపు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. జూనియర్ ఇంటర్మీడియెట్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ, ఎంఈసీలతో అగ్రికల్చర్ - క్రాప్ ప్రొడక్షన్, కంప్యూటర్ గ్రాఫిక్స్, యానిమేషన్, ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్, కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఫిజియోథెరపీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 130 జూనియర్ కాలేజీలలో బాలురకు 11,360 సీట్లు, 127 జూనియర్ కాలేజీల్లో బాలికలకు 10,720 సీట్లు ఉన్నాయని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు సొసైటీ వెబ్‌సైట్ https:// mjptbcwreis. telangana.gov.in (ro) https:// mjpabcwreis. cgg.gov.in/ TSMJBCWEB/ లో లేదా 040-23328266 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. బీసీ గురుకుల పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, వారు 10వ తరగతి చదివిన గురుకుల స్కూల్‌లో సంబంధిత ప్రిన్సిపాల్‌కు దరఖాస్తు ఇస్తే సరిపోతుందని వివరించారు.

## కర్రెగుట్టల్లో టెన్షన్ టెన్షన్ ఏం జరుగబోతోంది



ములుగు/ఛత్తీస్ గఢ్, తెలంగాణ ఏప్రిల్ 22

ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో అలజడి రేగింది. ములుగు జిల్లాలోని కర్రెగుట్టలను 2 వేల మంది భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో కర్రెగుట్టలు విస్తరించి ఉన్నాయి. కర్రెగుట్టల్లో భారీగా మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో ఆపరేషన్ చేపట్టారు. బచావో కర్రెగుట్టలు పేరుతో ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. అటు ఛత్తీస్‌గఢ్ నుంచి ఇటు తెలంగాణ వైపు నుంచి కర్రెగుట్టలను సీఆర్పీఎఫ్ బలగాలు చుట్టుముట్టాయి. ఇప్పటికే కర్రెగట్టల చుట్టూ భారీ పేలుడు పదార్థాలు పెట్టినట్టుగా ప్రకటించిన మావోయిస్టులు.. ఆ వైపు ఆదివాసీలు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో ఏక్షణం ఏం జరుగుతుందో అనే టెన్షన్ నెలకొంది. అయితే ఊసూర్ బ్లాక్‌లోని కర్రెగుట్టల సమీపంలో ఈరోజు (మంగళవారం) ఉదయం నుంచి భద్రతా బలగాలు - మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగినట్లు తెలుస్తోంది. అయితే కాల్పులను పోలీసులు ధృవీకరించలేదు.

## ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలదే హవా!



హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 22

ఇంటర్ మొదటి సంవత్సరం ఉత్తీర్ణత శాతం 66.89%
బాలుర ఉత్తీర్ణత 57.83%
బాలికల ఉత్తీర్ణత 73.83%
మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరైన మొత్తం విద్యార్థులు 4,88,430
ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత శాతం 71.37%
బాలుర ఉత్తీర్ణత 57.83%
బాలికల ఉత్తీర్ణత 74.21%
ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరైన మొత్తం విద్యార్థులు 5,08,582

## లక్ష దాటేసిన బంగారం ధర

న్యూఢిల్లీ : బంగారం ధరలు రాకెట్‌లా దూసుకుపోతున్నాయి. తులం బంగారం రూ.1 లక్ష దాటేసింది. గ్రాము ధర రూ.10,000 పైమాటే. గుడ్‌రిటర్న్స్ సమాచారం మేరకు మంగళవారం హైదరాబాద్‌లో ఒక్క గ్రాముపై రూ.300 పెరిగి రూ.10,135గా పలికింది. అంతర్జాతీయంగా ఔన్సు లేదా 31.10 గ్రాముల బంగారం ధర 3,467 డాలర్లకు చేరింది. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.3,000 పెరిగి రూ.1,01,500గా నమోదయ్యింది. 22 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన బంగారంపై రూ.2,750 పెరిగి రూ.93,050గా చోటు చేసుకుంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల ధర రూ.1,01,350గా, 22 క్యారెట్ల ధర రూ.92,900గా పలికింది. ట్రంప్ టారిఫ్‌లకు తోడు అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగించనుందన్న సంకేతాలు బంగారం ధరలకు ఆజ్యం పోస్తోన్నాయి.

## నేడు పార్లమెంటులో జమిలి ఎన్నికలపై సమీక్ష



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 22

జమిలి ఎన్నికలపై పార్లమెంటరీ కమిటీ మంగళవారం నిపుణులతో భేటీ కానుంది, జమిలిపై మరోసారి కదలిక వచ్చింది. ఇక మంగళవారం ఢిల్లీలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ జాయింట్ పార్ల మెంటరీ కమిటీ సమావేశం కానుంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సమావేశం జరగనుంది. ఇక త్వరలోనే పార్లమెంటరీ కమిటీ వైబ్‌సైట్‌ను ప్రారంభించనుంది. క్యూఆర్ కోడ్ సౌకర్యంతో వన్ నేషన్ వన్ ఎలక్షన్ వెబ్ సైట్ అందుబాటులోకి రానుంది. అన్ని భారతీయ భాషల్లో వెబ్‌సైట్‌ను అందుబాటు లోకి తీసుకొచ్చేందుక కమిటీ కసరత్తు చేస్తోంది. నేటి జేపీసీ సమావేశంలో జస్టిస్ హేమంత్ గుప్తా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, జస్టిస్ ఎస్.ఎన్. ఝా జమ్మూ కాశ్మీర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, డా. జస్టిస్ బి.ఎస్. చౌహాన్ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి,తోపాటు. 21వ లా కమిషన్ చైర్మన్, డా. అభిషేక్ మను సింఘ్వి రాజ్యసభ సభ్యుడు, సీనియర్ న్యాయవాది సమావేశం కానున్నారు. మోడీ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి ఒకేసారి జమి లి ఎన్నికలు నిర్వహించేలా కసరత్తు చేస్తోంది. దీంతో మాజీ రాష్ట్రపతి కోవింద్ ఆధ్వర్యంలో కమిటీ వేసింది. ఇందుకు సంబంధించిన నివేదికకు కేంద్రమంత్రి వర్గం ఆమోదం తెలిపింది. త్వరలోనే ఇది చట్టం కాబోతుంది. ఇందుకోసం కేంద్రం కసరత్తు చేస్తోంది. బిల్లు పార్లమెంట్ ఉభయసభల్లో ఆమోదం పొందితే.. ఇకపై ఒకేసారి ఎన్నికలు జరగనున్నాయి.

## రైతులకు తీపికబురు. త్వరలోనే ఖాతాల్లోకి డబ్బులు




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 22

తెలంగాణలో రైతులకు పెట్టుబడి సాయం కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న రైతు భరోసాపై కీలక అప్‌డేట్ వచ్చింది. యాసంగి సీజన్ రైతు భరోసా సాయాన్ని త్వరలోనే రైతుల అకౌంట్లలో జమ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. 4 ఎకరాలలోపు రైతులకు ఇప్పటికే సాయం అందగా, ఆపైన ఉన్న రైతులందరికీ పూర్తిస్థాయిలో రిలీజ్ చేయనున్నారు. ఇందుకోసం రూ.4వేల కోట్లు అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. నిధుల సర్దుబాటు అనంతరం డబ్బులు జమ చేయడంపై ప్రభుత్వం ప్రకటన చేసే అవకాశం ఉంది. అయితే కొంతమంది రైతులకే రైతు భరోసా ద్వారా పంట సహాయం అందడంతో మిగతా రైతులు ఆందోళన చెందుతున్నారు. యాసంగి సీజన్ పూర్తయినప్పటికీ కూడా ఇంకా రైతు భరోసా కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పటివరకు నాలుగు ఎకరాల లోపు ఉన్న రైతుల ఖాతాలలో పంట పెట్టుబడి సహాయం జమ అయ్యింది. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితుల కారణంగా నాలుగు ఎకరాల లోపు రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులు జమ చేశారు. కాగా పెండింగ్ లో ఉన్న యాసంగి రైతు భరోసా డబ్బులను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. మే రెండో వారంలోగా ప్రతి రైతుకు రైతు భరోసా అందించే విధంగా అధికారులు కసరత్తు నిర్వహిస్తున్నారు.

## హెలికాప్టర్ ఎగరడం లేదని పోలీసులకు ఫిర్యాదు




సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 22

అమ్మమ్మ ఊరిలో నిర్వ హించే జాతరలో ఓ పదేళ్ల బాలుడికి తన తాత కొనిచ్చిన హెలికాప్టర్ పనిచేయకపోవడంతో, దుకాణం యజమానిపై చర్యలు తీసుకోవాలంటూ ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాడు. తల్లిదండ్రులతో కలిసి కర్ణాటకలోని బర్మా నాగన్‌పల్లిలో ఉంటున్న వీరారెడ్డి (10) సిద్దేశ్వర జాతర ఉత్సవాల కోసం నాలుగు రోజుల క్రితం సంగారెడ్డి జిల్లా కంగ్టిలోని అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. జాతరలో ఓ వ్యాపారి వద్ద రూ. మూడు వందలకు బొమ్మ హెలికాప్టర్‌ను కొనుగోలు చేశాడు. దాన్ని ఇంటికి తీసుకొని వెళ్లాక అది పని చేయ లేదు.దీంతో ఆ బాలుడు దాన్ని తీసుకెళ్లి వ్యాపారికి పనిచేయడం లేదని చెప్పడంతో మొదలు తీసుకున్న దాన్ని మార్చి వేరేది ఇచ్చాడు. ఇంటికి వెళ్లాక అది కూడా పని చేయలేదు. ఇలా పలుమార్లు మార్చిన ప్పటికీ నాలుగోసారి మళ్లీ వచ్చిన బాలుడిపై వ్యాపారి ఆగ్రహం వ్యక్తం చేయడంతో వీరారెడ్డి నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. తనను మోసం చేసిన వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విషయం తెలుసుకున్న బాలుడి తాత పోలీసులతో మాట్లాడారు. తన మనవ డు ఇంతకు ముందు తన తోపాటు పోలీసస్టేషన్‌కు వచ్చాడని, అదే ధైర్యంతో బొమ్మ హెలికాప్టర్ ఎగరడం లేదని చెప్పేందుకు వచ్చి ఉంటాడని తెలిపారు. దీంతో పోలీసులు బాలుడి ని సముదాయించి పంపిం చారు. పదేళ్ల బాలుడు వ్యాపారిపై పోలీసులకు పిర్యాదు చేసేందుకు వెళ్లడం పట్ల అతని ధైర్యాన్ని పలువురు అభినందిస్తున్నారు.

## అమ్మో..! వందే భారత్

నివాస్ న్యూస్ ప్రతినిధి



న్యూఢిల్లీ : భారతీయ రైల్వేలో సమూల మార్పులను తీసుకొస్తున్నామని కేంద్రంలోని మోడీ సర్కారు గొప్పలు చెప్పుకుంటున్నది. ఇందులో భాగంగా భారత్‌లోని మొట్టమొదటి సెమీ-హై-స్పీడ్ 'వందే భారత్' రైలుకు తీవ్ర ప్రచారాన్ని కల్పించింది. అది తమ ప్రభుత్వ ఘనతగా చెప్పుకున్నది. అయితే, 'వందే భారత్' భద్రతా ప్రమాణాలు మాత్రం ఆందోళనను కలిగిస్తున్నాయి. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ పశువులను ఢకొన్న సందర్భాలలో కూడా తీవ్రమైన ప్రమాదాలకు గురవుతుందని రైల్వే భద్రతపై ఒక నివేదిక పేర్కొన్నది. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, రైల్వే సేఫ్టీ కమిషన్ ఈ నివేదికను రూపొందించింది.

'దృఢమైన కంచెను ఏర్పాటు చేయాలి'

ఈ నివేదిక ప్రకారం.. వందే భారత్ రైళ్లలోని ప్రముఖ కోచ్ లోకోమోటివ్.. సాధారణ రైళ్ల కంటే చాలా తేలికైనది. ఏదైనా అడ్డంకిని ఢకొనటం లేదా పశువులు కూడా ఢకొంటే అధిక వేగంతో తీవ్రమైన ప్రమాదానికి దారితీయవచ్చు. హై-స్పీడ్ రైళ్ల నిర్వహణకు సంబంధించి రైల్వేలు తీసుకోవలసిన భద్రతా చర్యలను నివేదిక వివరించింది. రైళ్లకు ముప్పును కలిగించే మానవులు, పశువులను నిరోధించడానికి దృఢమైన కంచెను ఏర్పాటు చేయాలని సూచించింది. 160 కి.మీ. వేగంతో రైళ్లు నడిచే మార్గాల్లో లెవల్ క్రాసింగ్ గేట్లను తొలగించాలని పేర్కొన్నది.

'ఆర్‌పిఎఫ్ సిబ్బందిని నియమించండి'

భారతీయ రైల్వే.. క్రమం తప్పకుండా అతిక్రమించే ప్రదేశాలు, పశువుల ప్రవేశ ప్రదేశాలను గుర్తించాలని నివేదిక సూచించింది. రైల్వే రక్షణ దళం (ఆర్‌పిఎఫ్) సిబ్బందిని మోహరించడం, క్రమం తప్పకుండా పెట్రోలింగ్ చేయడం, రైతులు తమ పశువులతో దాటడానికి వీలుగా సబ్‌వేను అందించడం వంటి తగిన యంత్రాంగాన్ని రూపొందించాలని వివరించింది. భారతదేశపు మొట్టమొదటి సెమీ-హై-స్పీడ్ రైళ్లు అయిన వందే భారత్ రేక్‌లను చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ, మోడరన్ కోచ్ ఫ్యాక్టరీ, రారుబరేలిలలో తయారు చేస్తున్నారు. గతేడాది డిసెంబర్ 26 నాటికి రైల్వే నెట్‌వర్క్‌లో మొత్తం 136 వందే భారత్ రైలు సేవలు నడుస్తున్నాయి.

అధిక వేగంతో పశువులను ఢకొంటే తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశమున్నదని భద్రతా నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. రైల్వేలు అనేక మార్గాల్లో 160 కి.మీ. వేగంతో రైళ్లను నడపాలని యోచిస్తున్న సమయంలో ఈ హెచ్చరిక రావటం గమనార్హం. ఆర్పీఎఫ్, ఇతర శాఖ అధికారులు సమయానికి ఉమ్మడి తనిఖీలు చేసి అతిక్రమణలను నిరోధించాలని నివేదిక పిలుపునిచ్చింది. రైల్వే ప్రాపర్టీని ఆనుకుని ఉన్న భూనివాసితులు ట్రాక్ దాటడం ద్వారా కలిగే ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రైళ్ల వేగాన్ని 130 నుంచి 160 కిలోమీటర్లకు పెంచుతున్నప్పుడు శాశ్వత, తాత్కాలిక వేగ పరిమితులు పెద్ద సంఖ్యలో ఉండటంతో లోకో పైలట్లకు నిరంతరం ఒత్తిడి కలుగుతున్నది. ఈ విషయంలో రైల్వే తగిన చర్యలు తీసుకోవాలని నివేదిక సూచించింది.

# భూమాత భద్రంగా..నేడు ఎర్త్ డే

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 22

ఈరోజు వరల్డ్ ఎర్త్ డే. మదర్ ఎర్త్‌ను పరిరక్షించాలని అందరికీ ఉంటుంది. అయితే వ్యక్తులుగా మనం ఏం చేయాలనే సందేహానికి సమాధానం ఉండదు.

ఆ సందేహానికి సమాధానాలు వీళ్లంతా. లీలాలక్ష్మారెడ్డి రీ ఫారెస్టేషన్ ద్వారా గ్లోబల్ వార్మింగ్ కారణంగా ఎదురైన గ్రీన్‌హౌస్ గ్యాసెస్ విడుదలను నియంత్రిస్తున్నారు. అంకారావు గ్లోబల్ క్లీనప్ కాన్సెప్ట్‌లో అడవులను కాపాడుతూ ప్లాస్టిక్ కారణంగా ఎదురయ్యే అనారోగ్యాల నుంచి వన్యపాణులను రక్షిస్తున్నారు.

స్పందన ప్లాస్టిక్ వినియోగాన్ని నివారిస్తూ పవర్ వినియోగాన్ని తగ్గించడం, సస్టెయినబుల్ ఫ్యాషన్‌లో భాగంగా రీ యూజ్‌ని ప్రోత్సహిస్తూ కెరీర్‌ని పర్యావరణహితంగా మలుచుకున్నారు. చిన్నారి ఆరాధన సముద్రాల నుంచి ప్లాస్టిక్‌ని ఏరివేస్తూ సముద్రజీవుల సంరక్షణ కోసం పని చేస్తోంది. వీరంతా మన బతుకులు ఛిద్రం కాకుండా ఉండాలంటే భూమి భద్రంగా ఉండాలని చెబుతున్నారు భావి తరాలకు పరిశుభ్రమైన భూమిని అందించాలనే ప్రపంచ ఎర్త్‌డే లక్ష్యానికి మార్గదర్శనం చేస్తున్నారు.

భూగోళాన్ని కాపాడుదాం!

గ్లోబల్ ఎర్త్ డే 2025... 'అవర్ పవర్, అవర్ ప్లానెట్' థీమ్‌తో మన ముందుకు వచ్చింది. 'మనకు రకరకాల శక్తి వనరులున్నాయి. భూమికి హాని కలిగించకుండా భవిష్యత్తును నడిపించే ఇంధనం పునరుత్పాదక శక్తి మాత్రమే' అనే అంశాన్ని ప్రతిబింబించే పోస్టర్ తయారైంది. నిజానికి ఎర్త్ డే అంటే ఎర్త్ యాక్షన్ డే. భూమిని పరిరక్షించుకోవడానికి మనుషులుగా మనమంతా కార్యాచరణ చేపట్టాల్సిన రోజు. ఏటా ఏప్రిల్ 22వ తేదీన ఎర్త్‌డేని జరుపుకుంటున్నాం. 55 ఐదేళ్ల కిందట 1970లో యూఎస్‌లో మొదలైన ఈ ఎర్త్ డే నిర్వహణ క్రమంగా విస్తరించింది. ప్రస్తుతం 193 దేశాలు భూమిని పరిరక్షించే బాధ్యతలో పాలు

పంచుకుంటున్నాయి.

ప్రతి రోజూ ఎర్త్ డే!

సీజీఆర్ (కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్) ను పదిహేనేళ్ల కిందట ఎర్త్ డే రోజునేప్రారంభించాం. అప్పటి నుంచి 13 లక్షల మంది ఎర్త్ లీడర్స్‌ను తయారు చేశాం. యంగ్ ఎర్త్ లీడర్స్‌ప్రోగ్రామ్ నిర్వహించడంలో మా ఉద్దేశంకొత్త తరాలకు బాధ్యతాయుతమైన జీవనశైలిని అలవరచడమే. అలాగే ఈస్టర్న్ ఘాట్స్ కన్వర్జేషన్‌ను చేపట్టాం. ఎర్త్ డే అంటే ఏడాదికి ఒక రోజు మాట్లాడుకుని మరిచి పోవడం కాదు. ప్రతి రోజూ ఎర్త్ డేనే. పిల్లల పుట్టిన రోజు ఏడాదికి ఒక రోజు చేస్తాం.

మిగిలిన రోజుల్లో కూడా వాళ్లకు పోషకాహారం, అనారోగ్యం వస్తే వైద్యం చేయించడంతోపాటు వారి బాగోగులన్నీ చూసినట్లే ఇది కూడా. పిల్లల భవిష్యత్తు కోసం జీవితాలను అంకితం చేసే పేరెంట్స్‌కి కూడా వారి కోసం మంచి ఎన్విరాన్‌మెంట్‌ని అందించాలనే ధ్యాస ఉండడం లేదు. భూమిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత, ఎవరికి వారు ఇది తమ ఒక్కరి బాధ్యత కాదన్నట్లు ఉంటున్నారు. మనకున్నది ఒక భూమి- ఒక కుటుంబం- ఒక భవిష్యత్. ఇవి బాగుండాలంటే వ్యక్తులుగా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. అప్పుడే భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన మదర్ ఎర్త్‌ని ఇవ్వగలుగుతాం.

కోరుపోల్ లీలా లక్ష్మారెడ్డి, ప్రెసిడెంట్, సీజీఆర్

తొలకరి... మొక్కల పండగ!

ప్రకృతికి మనం ఏమిస్తే అది మనకు తిరిగి దానినే ఇస్తుంది. మంచి చేస్తే మంచినందుకుంటాం. చెడు చేస్తే ఆ పర్యవసానాలను చవి చూస్తాం. వందల ఏళ్ల వెనక్కు వెళ్తే మన గ్రామాల్లో పండుగకో చెట్టు నాటే అలవాటుండేది. మొక్కను ప్రేమించడం, పూజించడం మన సంస్కృతి. ఆ కల్చర్‌ని విసిరిపారేశాం, తిరిగి అదే డైలీ రొటీన్‌ని అక్కున చేర్చుకోవాల్సిన అవసరం వచ్చింది. అందుకే కోటి విత్తన బంతుల ఉద్యమం చేపట్టి విజయవంతంగా పూర్తి చేశాను. తొలకరి చినుకులు పడగానే మొక్క నాటడాన్ని అలవాటు చేసుకోవాలి. తొలకరిని మొక్కల వసంతంగా వేడుక చేసుకోవాలి.

అంకారావు (జాజి) కొమ్మెర, ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా



ఎకో వారియర్

సేవ్ ఓషన్ ఇనిషియేటివ్‌లో భాగంగా పదేళ్ల తారాగై ఆరాధన 11.30 గంటలు నీటి లోపల ఉండి 1200 కిలోల ప్లాస్టిక్‌ని ఒడ్డుకు చేర్చింది. చెన్నైకి చెందిన ఆరాధన ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆఫ్ డైవింగ్ ఇన్‌స్ట్రక్టర్స్' సర్టిఫికేట్ పొందిన స్కూబా డైవర్. ఐదేళ్ల వయసులో డైవింగ్ మొదలు పెట్టిన ఆరాధన ఇప్పటి వరకు 30 వేల కిలోల ప్లాస్టిక్‌ని వెలికి తీసి సముద్రానికి ఊపిరిపోసింది. భూమండలంలోని అన్ని సముద్రాల్లో కలిపి యాభై ట్రిలియన్‌ల ప్లాస్టిక్ ముక్కలు ఉంటాయని అంచనా. ఇది ఇలాగే కొనసాగితే తీరం కోతకు గురవడంతోపాటు సముద్రాలు విస్తరించే ప్రమాదం పొంచి ఉంది. అంతేకాదు, 700 రకాల సముద్రజీవుల మనుగడ ప్రశ్నార్థకమవుతుంది కూడా. 'ప్లాస్టిక్ బ్యాగ్ ఇస్తున్న ప్రతి చోటా క్లాత్ బ్యాగ్ కావాలని అడగండి. మొదట మీ ఇంటిని ప్లాస్టిక్ ఫ్రీగా మార్చుకోండి. ఆ తర్వాత మీరు నివసిస్తున్న వీధిని మార్చండి. ఆ తర్వాత సముద్రాన్ని ప్రక్షాళన చేయండి' అని ఆరాధన ప్రతి ఒక్కరినీ వేడుకుంటోంది.

జెన్ జెడ్ ఎంటర్‌ప్రెన్యూర్

మేము మోడరన్ ఎనర్జీ మినిమమ్ థీమ్‌లో భాగమయ్యాం. పవర్ వినియోగాన్ని తగ్గించడానికి స్టోర్ కోసం గాలి వెలుతురు ధారాళంగా ప్రసరించే భవనాన్ని ఎంచుకున్నాం. పగలు లైట్, ఫ్యాన్ వేయాల్సిన అవసరమే ఉండదు. ప్లాస్టిక్ రహితంగా కూడా డిజైన్ చేశాం. క్యారీ బ్యాగ్‌ల విషయానికి వస్తే పేపర్ బ్యాగ్‌లు రీ యూజ్‌కి ఉపయోగపడడం లేదు. దాంతో నాన్‌ఓవన్ బ్యాగ్‌లు వాడుతున్నాం. సొసైటీలో ఎంత అవేర్‌నెస్ వచ్చిందంటే... మా కస్టమర్‌లు మా స్టోర్ వైపు నుంచే వెళ్లేటప్పుడు ఆ బ్యాగ్‌లను రీ యూజ్ కోసం తెచ్చిస్తున్నారు. ప్రైస్ ట్యాగ్‌కి దారం, నూలు, పేపర్‌లనే వాడుతాం. మంచినీటికి మాత్రం కొందరు కస్టమర్‌లు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బాటిళ్లనే అడుగుతున్నారు. ఇక మా దగ్గరకు వచ్చే క్లాత్ వేస్ట్‌ని రీ యూజ్ చేయడానికి రకరకాలుగా ఆలోచిస్తున్నాం, ఇంకా స్పష్టమైన రూపం రాలేదు. మా పార్టనర్స్ అనూష, అమృతలు కూడా ఎకో ఫ్రెండ్లీ లైఫ్ స్టయిల్‌ని గౌరవిస్తారు. కాబట్టి మా స్టోర్‌ని ఇలా యూనిక్‌గా తీసుకురాగలిగాం. ఒక మోడల్‌ని ఎవరో ఒకరు మొదలుపెడితే మిగిలిన వాళ్లు అందుకుంటారు. ఆ మొదటి అడుగు వేశాం.వి. స్పందన, కో ఫౌండర్, లావెండర్ లేన్ - హౌస్ ఆఫ్ ఫ్యాషన్

నేడు ఎర్త్ డే ఉమెన్స్ సమ్మిట్

'ఎర్త్ డే ఉమెన్స్ సమ్మిట్-2025' ఈరోజు అమెరికాలోని డల్లాస్‌లో జరుగుతుంది. వాతావరణ మార్పులను పరిష్కరించడానికి మహిళల ఆలోచనలు, సృజనాత్మక పరిష్కారాలకు ఈ సమ్మిట్ వేదిక కానుంది. 'నాయకత్వ స్థాయిలో మహిళలు ఉండడం వల్ల సమాజం, ఆర్థిక వ్యవస్థ, పర్యావరణంలో మెరుగైన ఫలితాలు కనిపిస్తాయి' అంటున్నారు గ్లోబల్ గ్రీన్ సిఇవో విలియం బ్రిడ్జ్. వాతావరణ సంక్షోభాన్ని పరిష్కరించడానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వ, వ్యాపార, పౌర సమాజ ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటారు.

# యుద్ధ వాతావరణంలోనే వైసీపీ పుట్టింది.. ఆ తర్వాత కూడా యుద్ధమే..!

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి వైసీపీ యుద్ధ వాతావరణంలోనే పుట్టిన పార్టీ.. అంతేకాదు పార్టీ పుట్టిన తర్వాత పదేళ్లపాటు మనం యుద్ధ వాతావరణంలోనే ఉన్నామని గుర్తుచేశారు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. పీఏసీ సమావేశంలో నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పొలిటికల్ అడ్వైజరీ కమిటీ పార్టీలో అత్యున్నతమైనది. ఇందులో తీసుకునే నిర్ణయాలు పార్టీ దశ, దిశను నిర్ణయిస్తాయి. ప్రతి అంశం మీద పార్టీకి దిశా నిర్దేశం చేస్తుంది. వివిధ అంశాల మీద సమగ్రంగా చర్చిస్తూ, పార్టీకి సూచనలు చేస్తుంది. పార్టీ ఏం చేయాలన్న దానిపైన కూడా తగిన ఆలోచనలు చేస్తుంది.. సలహాలు ఇస్తుందన్నారు.. ఇప్పుడు పార్టీని పునర్ నిర్మించే కార్యక్రమంలో భాగంగా వివిధ బాడీలను నిర్మిస్తూ వస్తున్నాం. జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు నియోజకవర్గాలకు అబ్జర్వర్లు, పీఏసీ ఏర్పాటు ఇలా అన్నిరకాలుగా పార్టీ నిర్మాణం అవుతోంది.. గ్రామస్థాయికి కూడా పార్టీ వెళ్లాలి.. బూత్ లెవల్ కమిటీలు కూడా ఏర్పాటు చేసుకోవాలి.. వచ్చే ఆరు నెలల్లో మొత్తం నిర్మాణం పూర్తికావాలని ఆదేశించారు.

ఇక, ప్రజల తరఫున మనం పోరాటాలు ఇప్పటికే మొదలుపెట్టాం. పోరాటాలు ముమ్మరం చేస్తాం అన్నారు వైఎస్ జగన్.. ప్రజల తరఫున గొంతు విప్పాలి. అందరూ ప్రజల తరఫున మాట్లాడాలన్న ఆయన.. పార్టీ అధికారంలోకి వస్తుంది.. మరింతగా ప్రజలకు సేవలందిస్తుందన్నారు.. పార్టీకి పెద్దగా మీడియా లేదు.. కానీ, టీడీపీకి పత్రికలు, అనేక ఛానళ్లు ఉన్నాయి.. సోషల్ మీడియాలో వారికి ఉన్మాదులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. గ్రామస్థాయిలో కార్యకర్తను తయారుచేయాలి. అన్యాయాలను ఎదిరించడానికి, ప్రజల ముందు పెట్టడానికి ఫోన్ అనే ఒక బ్రహ్మాండమైన సాధానాన్ని వాడుకోవాలని సూచించారు.. కాంగ్రెస్ పార్టీని విభేదించి బయటకు వచ్చినప్పుడు మనపై ఇప్పటి మాదిరిగానే తప్పుడు ప్రచారాలు, దుర్మార్గపు ప్రచారాలు చేశారు. ఇప్పుడు కూడా చంద్రబాబు నాయుడిపై వ్యతిరేకతను మూసేయడానికి ప్రయత్నిస్తున్నారు.. రాష్ట్రాన్ని ఒక భయంలో పెట్టి, పాలన కొనసాగించాలన్న చంద్రబాబు నాయుడి ధోరణిపై కచ్చితంగా ప్రజలు తగిన రీతిలో




స్పందిస్తారన్నారు.

చంద్రబాబు పెడుతున్న కేసులకు ఏమవుతుంది..? జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు అన్నారు జగన్.. 16 నెలలు నన్ను జైల్లో పెట్టారు. పార్టీని నడిపే పరిస్థితులు లేకుండా చేశారని గుర్తుచేసుకున్నారు.. ఈ ప్రభుత్వం ఎన్నికేసులు పెడితే, ప్రజలు అంతా స్పందిస్తారని తెలిపారు.. ప్రభుత్వం చేస్తున్న కుట్రలు, పన్నాగాలు తాత్కాలికం.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మన చేసే పోరాటాలు, ప్రజా సమస్యలపట్ల స్పందిస్తున్న తీరును ప్రజలు గుర్తిస్తారు. ఈ మూడు సంవత్సరాలు కూడా ప్రజల్లోకి ఉద్ధృతంగా వెళ్లాలి.. ప్రజల తరఫున గట్టిగా ప్రశ్నించాలి, పోరాటంచేయాలి.. ఎలాంటి రాజీపడొద్దు అంటూ దిశానిర్దేశం చేశారు వైసీపీ అధినేత వైఎస్ జగన్.

# ఉగ్రవాదుల కాల్పులలో పెరుగుతున్న మరణాలు : అమిత్ షాకు మోడీ ఫోన్

శ్రీనగర్,నివాస్ న్యూస్ ప్రతినిధి జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు మళ్లీ రెచ్చిపోయారు.. ప్రముఖ టూరిస్ట్ స్పాట్ పహల్‌గామ్‌లో పర్యాటకులను టార్గెట్ చేస్తూ కాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కాల్పులలో ఇప్పటి వరకు అయిదుగురు మరణించారు.. మరో అయిదుగురు తీవ్రంగా గాయపడ్డారు గాయపడ్డ వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి భారీగా భద్రతా బలగాలు చేరుకున్నాయి. కాల్పులు జరిపిన ఉగ్రవాదుల కోసం ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు జల్లెడపడుతున్నాయి.

సమ్మర్ సీజన్ కావడంతో మినీ స్విట్జర్లాండ్ పేర్కొనే పహల్గాంలోని బైసరీన్ వ్యాలీ ప్రాంతాన్ని చూసేందుకు పర్యాటకులు పోటెత్తారు. అయితే, ఈ బైసరీన్ వ్యాలీని సందర్శించాలంటే కాలినడకన లేదంటే గుర్రాలమీద చేరాల్సి ఉంటుంది. దీన్నే అదునుగా భావించిన ముష్కరులు పర్యాటకులే లక్ష్యంగా కాల్పులు జరిపారు. ముష్కరుల కాల్పులపై అప్రమత్తమైన భారత భద్రతాబలగాలు కూంబింగ్ ముమ్మరం చేశాయి. కాగా ,కాల్పుల ఘటనకు తామే బాధ్యులమంటూ పాక్ కు చెందిన లష్కరే తోయిబా అనుబంధంగా పనిచేస్తున్న టిఆర్ఎఫ్ ప్రకటన విడుదల చేసింది.



# రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు



నివాస్ న్యూస్ ప్రతినిధి పశ్చిమగోదావరి జిల్లా: తణుకు: ఏప్రిల్ 22: ఆరు మిల్లి కృష్ణ తులసి రాజకీయాలకు అతీతంగా తాను సేవాకార్యక్రమాలలో నిర్వహిస్తున్నానని ఆరిమిల్లి కృష్ణ తులసి అన్నారు. కోగంటి బృందావనం లోని క్లబ్ హౌస్ లో ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆరిమిల్లి కృష్ణ తులసి మాట్లాడుతూ ఈ రోజున ఈసమావేశంలో పాల్గొనడం నాకు చాలా ఆనందదాయకంగా ఉందని, తాను రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తణుకు పట్టణంలో చాలా ప్రాంతాలలో పరిశుభ్రత తక్కువగా ఉందని మనందరం నడుం కట్టుకొని తణుకును పరిశుభ్రత విషయంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచుదామని అన్నారు.కటారి శారదా దేవి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలోమానవత రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కోడూరి రాధా పుష్పావతి మాట్లాడుతూ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసిన శారద కి అభినందనలు తెలియజేశారు. కటారి శారదా దేవి మాట్లాడుతూ సేవాకార్యక్రమాలునిర్వహించడం తనకు చాలా ఇష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో కటారి శారదా దేవి చే స్పాన్సర్ చేయబడిన 50 భోజనపు క్యారియర్లను ముఖ్యఅతిథిఆరిమిల్లికృష్ణతులసిచేనిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధి కృష్ణ తులసిని, మన్నే రత్న కుమారి ని కో గంటి వాసులు ఘనంగా సత్కరించారు. ఇదే సమావేశంలో మన్నే రత్న కుమారి తణుకుమానవత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రానికి 2000 రూపాయలను ముఖ్య అతిథి కృష్ణ తులసి చేతుల మీదుగా రాష్ట్ర కన్వీనర్ రాధా పుష్పావతి కి, తణుకు మండలం అధ్యక్షురాలు శారదా దేవి కి అందించారు.ఈ సమావేశంలో మన్నే రత్నకుమారి, మానవత ప్రతిభా పురస్కారాల కమిటీ చైర్మన్ బోయపాటి రామలక్ష్మి, కోగంటి నివాసులు నిడదవోలు సత్తిరాజు, నిడదవోలు గోవర్ధిని, బొడ్డు సుబ్రహ్మణ్యం, బలుసు మంగతాయారు, నల్ల నాగమ్మ, వేమూరి పద్మ, ద్వారంపూడి సురేఖ, కడప ఇందిరా దేవి, మైనేని సురేఖ, కాకర్ల అమృత పాల్గొన్నారు .

# శాంతి స్కూల్ లో మాతృ మాత- మాతృ భూమి- మాతృ భాష పై అవగాహన - డాక్టర్ సాంబశివరావు





అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 22 :ఉప్పలగుప్తం స్థానిక శాంతి స్కూల్ లో మంగళవారం ఉదయం జరిగిన మాతృమాత మాతృభూమి- మాతృభాష అనే కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శివానిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ,వరల్డ్ రికార్డ్ హోల్డర్,ఇంటర్నేషనల్ యూత్ ఐకాన్ అవార్డు గ్రహీత డా.సాంబ శివ రావు పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ - గర్భ గుడిలో నవమాసాలు మోసి జన్మనిచ్చిన తల్లి గురించి, భూమి గొప్పతనం గురించి, భాష విలువను తెలియజేసే కార్యక్రమమే ఈ మాతృమాత మాతృభూమి మాతృభాష అని వివరాలు తెలియజేశారు. శాంతి స్కూల్ నిర్వాహకులు - వరల్డ్ రికార్డ్ గ్రహీత, డా. శాంతి స్వరూప్ పిల్లల చేత తల్లికి పాదాభివందనం,పాద పూజ కార్యక్రమం, తల్లులచే పిల్లలకు ఆశీర్వచనం నిర్వహించారు. శాంతి స్కూల్ పిల్లలను, తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో గొప్ప వారని, వారిని ఎలా గౌరవించాలో స్వీయ ఉదాహరణ ద్వారా వివరించారు. తను తల్లిదండ్రులకి ఇప్పటికీ పాదాభివందనం చేస్తానని,పిల్లలందరూ తల్లిదండ్రులను గౌరవించాలని, వారి మాటకు విలువ ఇవ్వాలని శాంతి స్కూల్ పిల్లలకు సూచించారు.ఈ కార్యక్రమంలో శాంతి స్కూల్ పిల్లలు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జున్నూరి శ్రీనివాన్,గణేశ్వరి దంపతులు,గ్రామ పెద్దలు అభినందించారు.స్కూల్ కరస్పాండెంట్ వెంకట సత్య ప్రసాద్,జయ లక్ష్మి, శివ రావు మాష్టారు,నాగేంద్ర కుమార్,కళ్యాణి,గౌతమ్ గౌడ్, భవాని, డి.లక్ష్మి, దుర్గాదేవి, వనిత, బేబీ,రాజేశ్వరి,సత్య వేణి తదితర స్కూల్ కోఆర్డినేటర్లు స్కూల్ సిబ్బంది, గ్రామ పెద్దలు విద్యార్థులు ఉల్లాసంగా కార్యక్రమం ఆనంతరం విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పిల్లల పౌష్టికాహారం పై అవగాహనా ర్యాలీ..






సఖినేటిపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు పౌష్టికాహారాన్ని సంపూర్ణంగా అందించి, వారి ఎదుగుదలకు ప్రభుత్వం అందించే సహాయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ రాజోలు అధికారిణి రమాదేవి అన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం అంతర్వేది దేవస్థానం,అంతర్వేదికర, పల్లిపాలెం, సఖినేటిపల్లిలోని సంజీవయ్య కాలనీలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతర్వేది లో సర్పంచ్లు జానుబాబు, శ్రీను లు గర్భిణీ స్త్రీ లకు శ్రీమంతం నిర్వహించారు.

పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల కలిగే లాభాలను సంపూర్ణంగా వివరించి, హైస్కూల్ మెయిన్ రోడ్డు వీధుల్లో ర్యాలీ చిన్నారులు,వారి తల్లులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ మీరా మునీషా, క్రాంతి, చంద్రకళ, విజయ భారతి, ఆశాజ్యోతి, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, ఆశావర్కర్లు, ఏ ఎన్ ఎం లు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన అయ్యప్ప ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు








మలికిపురం నివాస్ న్యూస్ ప్రతినిధి డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం గ్రామంలో ఎత్తు వంతెన వద్ద శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామివారి నూతన ఆలయప్రతిష్ఠా మహోత్సవము లు వైభవంగా నిర్వహించారు. అంపోలు ఉమా మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఈ రోజు రెండవరోజు నిత్యార్చన, మూలమంత్ర జపములు,స్తోత్రం పారాయణం, హెూమములు, క్షీరాధీ వాసం, ధాన్యాధివాసం, అష్టాదశాధిష్ఠ దేవతార్చన, విశేషహవనములు, సకల దేవతాఆయుధాభి హెూమం, పంచపల్ల, పంచామృతిక, పంచామృత, పుష్పదివాసం, ఫలాది వాసం, పంచాగావ్యాదివాస, యంత్రార్చన, నీరాజన మంత్ర పుష్పాములు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హారిహార సుత అయ్యప్పస్వామి, ఆలయ కమిటీ మరియు గ్రామ పురజనుల సహాయంతో, పండిత బృందం తో జరిపించారు.

# రాజకీయ ప్రతినిధులు అధికార యంత్రాంగానికి సహకరించాలి - జిల్లా రెవెన్యూ అధికారి రాజ కుమారి





అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రతి ఎన్నికకు సంబంధించి పూర్తి అవగాహనతో జిల్లా యంత్రాంగానికి సహకరించి ఎన్నిక లు స్వేచ్ఛగా,న్యాయ బద్ధంగా పారదర్శకంగా జరిగేలా తోడ్పాటును అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి ఎల్ ఎన్ రాజకుమారి కోరారు. మంగళవారం స్థానిక డిఆర్ఓ ఛాంబర్ నందు జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో నెలవారి సమావేశం డి ఆర్ఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ప్రాతి పదికగా పరిగణించే ఎన్నికలను ప్రభుత్వ జోక్యం లేకుండా స్వేచ్ఛగా నిర్వహించేందుకు రాజ్యాంగ నిర్మాతలు స్వయం ప్రతిపత్తి గల కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీల సహ కారం ఎంతో ముఖ్యమన్నారు.ఎన్నికల కమిషన్ తీసుకొస్తున్న పలు సంస్క రణలు నిబంధనలను రాజకీయ పార్టీలకు తెలియజేసేందుకు ప్రతినెల సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు.ఓటర్ల జాబితాలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని తమ దృష్టికి తెస్తే సరి చేయడానికి చర్యలు తీసుకుంటానన్నారు. ఈనెల ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకుల కు ఓటు నమోదు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు. గతంలో కొత్తగా ఓటు హక్కు పొందాలంటే జనవరి 1వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండి న వారికి అవకాశం ఉండేదనీ. ఎన్నికలసంఘం ఆ నిబంధనను సడలించి జనవరి, ఏప్రిల్, జులై,అక్టోబర్ నెలల్లో ఒకటో తేదీ నాటికి అర్హత కలిగిన యువత ఓటు నమోదుకు అవకాశం కల్పించిందన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా రాజకీయ పార్టీలు, సహకారం అందించాలని మీ–సేవా కేంద్రాలతోపాటు వినియోగదారుల సేవా కేంద్రాల్లో, చరవాణుల్లో ఓటు హక్కు నమోదు చేసుకొనవచ్చునన్నారు.ఒక ఫొటో, ఆధార్ కార్డు, కుటుంబ పెద్ద ఓటరు కార్డు నెంబర్ సిద్దంగా ఉంచుకుని నమోదు చేయాలి,మొదట రాష్ట్రం, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గం ఎంచు కోవాలనీ,ఆనంతరం వ్యక్తిగత వివరాలు నిర్దేశిత అంశం వద్ద తప్పుల్లేకుండా నమోదు చేయాలన్నారు. చివరగా ఇచ్చిన వివరాలన్నీ వాస్తవమేనని డిక్లరేషన్ ఇచ్చి సబ్మిట్ చేస్తే బి ఎల్ ఓ స్థాయిలో విచారణ చేసి ఓటరు కార్డును జారీ చేస్తారనీ,ఆన్లైన్లో నమోదు చేసుకోలేకపోతే సంబంధిత వార్డులో బూత్ లెవల్ అధికారి (బీఎల్)లను సంప్రదించి మ్యానువల్గా సైతం నమోదు చేసుకోవచ్చునన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ నమోదులో సమస్యలు సందేహాలు ఉంటే తమ దృష్టికి తెచ్చి నివృత్తి తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తరఫున దూరి రాజేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరఫున వడ్డీ నాగేశ్వరరావు బహుజన సమాజ్ పార్టీ తరఫున భవాని డీటీ శివరాజ్, జూనియర్ అసిస్టెంట్ సాయిరాం పాల్గొన్నారు.

# దివ్యాంగులలో ఉత్సాహం నింపిన సబ్ కలెక్టర్





కందుకూరు నివాస్ న్యూస్ ప్రతినిధి పట్టణంలోని కోవూరు రోడ్డు లో ఉన్న దివ్యాంగుల పాఠశాలలలో మంగళవారం సబ్ కలెక్టర్ శ్రీ పూజిత తన కుటుంబ సభ్యులతో కలిసి పరిశీలించి దివ్యాంగులలో కొత్త ఉత్తేజాన్ని నింపారు. సబ్ కలెక్టర్ రాకతో దివ్యాంగులు ఆనందోత్సవంలో మునిగిపోయారు. దివ్యాంగులతో సబ్ కలెక్టర్ ప్రేమానురాగాలతో ఆప్యాయంగా పలకరించి వారిని దగ్గరికి తీయడం అందరిని ఆశ్చర్యపరిచింది. ఒక ఉన్నత అధికారిని అన్న దర్పం లేకుండా అందరితో తమ సొంత ఇంటి వారితో ఉన్నట్టే నడుచుకోవటం చూసిన ప్రతి ఒక్కరూ ప్రశంసలు కురిపించారు. దివ్యాంగుల కోసం తనతో పాటు తీసుకొచ్చిన పెన్సిల్లు, పుస్తకాలు, పెన్నులు తోపాటు వారికి అవసరమైన ఆట వస్తువులను దివ్యాంగులకు సబ్ కలెక్టర్ అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానసికంగా ఇబ్బందులు పడుతున్న దివ్యాంగులను గౌరవించి వారికి ప్రేమను పంచాలని ఆమె కోరారు. వారితో సెల్ఫీలు దిగి వారిని మరింత ఉత్సాహపరిచింది. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి, దివ్యాంగులకు అందించే వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.

# మామిడి విషతుల్యం



బనగానపల్లె నివాస్ న్యూస్ ప్రతినిధి పండ్లలో రారాజైన మామిడి పండ్లను కార్బైడ్ తో మాగించి వ్యాపారులు విషతుల్యం చేస్తున్నారు. బనగానపల్లె ప్రాంతంలో నవాబుల కాలం నుండి బంగినపల్లి మామిడి పండ్లు ఎంతో ప్రసిద్ధి. మండలంలోని దద్దనాల ప్రాజెక్టు నుండి ఇల్లూరు కొత్తపేట వరకు జుర్రేరు వాగు వెంట నవాబుల కాలంలో మామిడి తోటలు విస్తారంగా ఉండేవి. రాను రాను మామిడి తోటలను తొలగించి రైతులు పంట పొలాలుగా తయారు చేశారు. ప్రపంచంలోనే బంగినపల్లి మామిడిపండు ఎంతో ప్రసిద్ధి. మామిడిపండ్లలో కౌసర్ బాగ్ బెనిషన్ ఎంతో ప్రసిద్ధిగాంచింది. ఇలాంటి మామిడి పండ్లును పక్వానికి రాకముందే కాల్షియం కార్బైడ్, రసాయన మందులతో మాగించి మామిడి పండ్లను వ్యాపారులు విషతుల్యం చేస్తున్నారు. పండ్లలో రారాజు మామిడి పండ్లు. వేసవి కాలం ప్రారంభమవడంతో మార్కెట్లోనికి మామిడి పండ్లు వస్తున్నాయి. మామిడి పండ్లు పక్వానికి రాకముందే, గాలికి రాలిన కాయలను వ్యాపారులు ప్రమాదకరమైన క్యాల్షియం కార్బైడ్ ను ఉపయోగించి మామిడి పండ్లను మాగించి మార్కెట్లో అమ్ముతున్నారు .ఆరోగ్యానికి హాని కలిగించే కాల్షియం కార్బైడ్ ను ప్రభుత్వం 2012లో నిషేధించింది. అయితే వ్యాపారులు గాలికి రాలిన మామిడికాయలను ,పక్వానికి రాని కాయలను తెంచి కాల్షియం కార్బైట్ వేసి మాగించి అమ్ముతున్నారు. ఈ మామిడి పండ్లను తిని ప్రజలు రోగాల బారిన పడుతున్నారు . క్యాల్షియం కార్బైట్ తో మాగించిన మామిడి పండ్లను తింటే క్యాన్సర్, అల్సర్, మూత్రపిండ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని డాక్టర్లు తెలుపుతున్నారు. అలాంటి ప్రమాదకరమైన కాల్షియం కార్బైట్ తో పండ్లను మాగించి వ్యాపారులు యథేచ్ఛగా అమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వేసవికాలం వచ్చిందంటే బనగానపల్లెలో తోపుడుబండ్లపై, షాపుల్లో రాశులుగా పోసి మామిడి పండ్లను అమ్ముతారు. కొందరు వ్యాపారులు స్వార్థంతో గాలికి రాలిన మామిడికాయలను, గాలివాన వస్తే కాయలు రాలిపోతాయని భయంతో మరికొందరు వ్యాపారులు పక్వానికి రాని కాయలను తెంచి కార్బైడ్ వేసి మామిడి పండ్లను మాగిస్తున్నారు. ఇలాంటి పండ్లను వ్యాపారులు అమ్ముతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పండ్లు పక్వానికి వచ్చినప్పుడు సహజ సిద్ధంగా వాటి నుంచి ఉత్పత్తి అయ్యే ఇతిలిన్ ఎంతో మోగుతాయి. పక్వానికి వచ్చినప్పుడు సహజ సిద్ధంగా మాగిన మామిడి పండ్లను తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఎన్నో విటమిన్స్ ఉన్న మామిడి పండ్లను కాల్షియం కార్బైట్ తో మాగించి పండ్లను వ్యాపారులు విషతుల్యం చేస్తున్నారు. కార్బైడ్ వేసి మాగించిన పండ్లను అమ్మకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.కాల్షియం కార్బైడ్ తో మాగించిన పండ్లు ఆరోగ్యానికి హానికరం– డాక్టర్ శివ శంకరుడు టంగుటూరు

# ప్రజా వేదికలో వచ్చిన వినతులను త్వరగా పరిష్కరించాలి - మంత్రి బీసీ

బనగానపల్లె :నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన వినతులను త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వినతి పత్రాలను స్వీకరించారు. గ్రామాలలో త్రాగునీటి సమస్య, రెవెన్యూ సమస్యలు, పింఛన్లపై అధిక దరఖాస్తులు వస్తున్నాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కారణంగా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజల నుంచి వచ్చే ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు మంత్రి సూచించారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని



బాధితులకు హామీ ఇచ్చారు.

# తమన్నా తళుకు బెళుకులు.. చూస్తూ ఉండిపోవాల్సిందే..!



మిల్కీ బ్యూటీ తమన్నా బాలీవుడ్ మూవీ చంద్ స రోషన్ చెహ్రా సినిమాతో తెరంగేట్రం చేయగా శ్రీ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత రెండేళ్లు తమిళ సినిమాల్లో నటిస్తూ వచ్చిన అమ్మడు మళ్లీ హ్యాపీడేస్ తో తెలుగులో నటించింది. హ్యాపీడేస్ సూపర్ హిట్ అవడంతో తమన్నాకి టాలీవుడ్ లో సూపర్ క్రేజ్ ఏర్పడింది. ఇక అక్కడ నుంచి ముందు యువ హీరోలతో నటించి ఆ తర్వాత స్టార్ ఛాన్సులు అందుకుంది అమ్మడు. సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి దాదాపు 20 ఏళ్ల కావొస్తున్నా ఇప్పటికీ యువ హీరోయిన్స్ కి పోటీ ఇస్తూ వరుస సినిమాలు చేస్తుంది తమన్నా. కేవలం హీరోయిన్ గానే కాదు అమ్మడు స్పెషల్ సాంగ్స్ కి కేరాఫ్ అడ్రెస్ గా మారింది. హీరోయిన్స్ లో కొద్దోగొప్పో డ్యాన్స్ చేస్తూ అలరించే తమన్నాతో జోడీ కట్టేందుకు స్టార్స్ కూడా ఆసక్తి చూపించారు. స్టార్ హీరోలతోనే కాదు సీనియర్ స్టార్స్ తో కూడా తమన్నా జత కట్టింది. చిరంజీవి నాగార్జున వంటి స్టార్స్ తో కూడా తమన్నా నటించింది. ఇప్పటికీ ఓ పక్క సీనియర్ ఫస్ట్ బెస్ట్ ఆప్షన్ గా తమన్నా తన సత్తా చాటుతుంది. మరోపక్క యువ హీరోలతో కూడా కలిసి చేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తుంది. తెలుగుతో పాటుగా తమిళ హిందీ పరిశ్రమల్లో కూడా తమన్నా సూపర్ క్రేజ్ తెచ్చుకుంది.

# అతని ప్రవర్తనతో చాలా భయపడ్డా!

ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. సౌత్ లో కనిపించాలంటే హీరోయిన్ మరీ సన్నగా ఉండకూడదని, అలా ఉంటే తప్పని శరీరాకృతి విషయంలో తాను ఎన్నో ఛాలెంజెస్ ఎదుర్కొన్నట్టు మాళవికా తెలిపింది. ఒకప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని మాళవిక వెల్లడించింది. గతంలో తనపై వచ్చిన విమర్శలు తనను ఎంతగానో బాధించాయని చెప్తూ తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని మాళవిక బయటపెట్టింది. ఒకరోజు రాత్రి తాను ఫ్రెండ్స్ తో కలిసి ముంబైలోని లోకల్ ట్రైన్ లో జర్నీ చేశానని, ఆ జర్నీ టైమ్ లో తనని ఒకతని ప్రవర్తన చాలా భయపెట్టిందని మాళవికా మోహనన్ తెలిపింది. మరో సినిమాను ఓకే చేసిన ప్రభాస్ జర్నీ చేస్తున్న టైమ్ లో ఆ కంపార్ట్‌మెంట్‌లో తను, తన స్నేహితులు తప్ప ఎవరూ లేరని, ఆ టైమ్ లో ఒకతను తమ కంపార్ట్‌మెంట్ లోకి వచ్చేందుకు ట్రై చేశాడని, అక్కడున్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని, అతని ప్రవర్తన తనను, తన ఫ్రెండ్స్ ను భయపడేలా చేసిందని, ఆ టైమ్ లో అసలేం చేయాలో అర్థం కాలేదని మాళవిక వెల్లడించింది. అలా భయపడుతూ ఉండగా ట్రైన్ మరో స్టేషన్ కు వచ్చిందని, అక్కడ తమ కంపార్ట్‌మెంట్ లోకి మరికొంత మంది వచ్చాక తమ భయం మొత్తం పోయిందని మాళవిక తెలిపింది. ఇక హీరోయిన్ లుక్స్ విషయంలో కూడా మాళవిక మాట్లాడింది. కొంచెం బరువు పెరిగి నార్త్ లో సినిమా చేయాలనుకుంటే అక్కడ ఛాన్సులు రావని, నార్త్ సినిమా కోసం కొంచెం సన్నబడి తిరిగి సౌత్ కు వస్తే ఇక్కడ బొద్దుగా ఉంటేనే బావుంటావంటారని మాళవిక తనకు ఎదురైన అనుభవాలను చెప్పుకొచ్చింది. దీంతో ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తల్లో కన్ఫ్యూజ్ అయ్యానని, తర్వాత మెల్లిగా సిట్యుయేషన్స్ అర్థమయ్యాయని ఏదేమైనా ఫిట్‌గా, హెల్తీగా ఉండాలని డిసైడ్



అయినట్టు అమ్మడు తెలిపింది. తన కెరీర్ స్టార్టింగ్ లో సన్నగా ఉన్నానని ఎంతోమంది ట్రోల్ చేశారని, ఆ తర్వాత కొంచెం లావు అయ్యేసరిగా అప్పుడు కూడా తనను విమర్శించారని చెప్పిన మాళవిక దక్షిణాది హీరోయిన్లు ఎక్కువగా బొద్దు మీదనే ఫోకస్ చేస్తారని, సోషల్ మీడియాలో కూడా బొద్దు కనిపించేలా దిగిన ఫోటోలనే షేర్ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేసింది మాళవిక.

# హైబ్రిడ్ పిల్లతో అందుకే అందరికీ ఇబ్బంది!

సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. ఆమెతో కలిగిన అనుభవాన్ని చందు రివీల్ చేసాడు. ఆ సమయంలో కథ, పాత్రల విషయంలో సాయిపల్లవి రెయిజ్ చేసే డౌట్లు మామూలుగా ఉండవు..ఆమెతో ఎవరు సినిమా తీయాలన్నా? ఒప్పించాలన్నా వాళ్లకు చుక్కలు కనిపిస్తాయన్నారు. సాయి పల్లవిని ఒప్పించడం అంటే? ఏ డైరెక్టర్కి అయినా ఓ సవాల్ గానే ఉంటుందని తన అనుభవాన్ని చెప్పే ప్రయత్నం చేసారు. తాజాగా సాయి పల్లవి కథలను ఎలా ఎంచుకుంటుందో రివీల్ చేసింది ఎలాటి పాత్రలోనైనా దాని లోతెంత అని చూస్తా. ఆ పాత్రలో బరువైన భావోద్వేగం ఉందా? లేదా? అన్నది ఎక్కువగా చూస్తా. దాని మీద నాలో నేనే విశ్లేషణ చేసుకుంటా. నటిస్తే ఎలా ఉంటుంది అన్నది మాత్రం సీరియస్ గా ఆలోచన చేస్తా. అన్నది తర్వాత సంగతి ఆ పాత్ర ద్వారా ప్రేక్షకుల్లో ఎంత వరకూ గుర్తింపు వస్తుందన్నది చూసుకుంటా. ఎందుకంటే ప్రేక్షకులకు నిజాయితీగల కథలు మాత్రమే చెప్పాలి. ఏ పాత్ర పోషించినా అందులో భావోద్వేగానికి ప్రేకేక్షకులు కనెక్ట్ అవ్వాలి. అలా కనెక్ట్ కాలేనప్పుడు ఎంత గొప్ప పాత్ర పోషించినా అది వృద్ధా ప్రయత్నమే అవుతుంది. అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచు కోవడం అన్నది గొప్ప విషయం. కానీ.. అవార్డుల గురించి ఎప్పుడు ఆలోచించను. ప్రేక్షకుల మెప్పు తర్వాత అవార్డులు వస్తే దాన్ని బోనస్ గా మాత్రమే భావిస్తాను. అలా అవార్డులకు రెండో ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. సాయిపల్లవి అందుకే తక్కువ సినిమాలు చేయగల్గింది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకుని కొనసాగుతుంది. ప్రకటనల్లో కనిపించదు...గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కోట్లు ఇస్తామన్నా నో ఛాన్స్ అంటూ రిజెక్ట్ చేస్తుంది

## నివాస్ న్యూస్ సినిమా

# ది పర్ఫెక్ట్ బోల్డ్ బ్యూటీ..!



శ్రీదేవి కూతురు జాన్వి కపూర్ బోల్డ్ ఇమేజ్ సంపాదించేందుకు బాగానే కష్టపడుతుంది. సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సరే రెగ్యులర్ గా తన లేటెస్ట్ ఫోటో షూట్స్ తో తన మీద ఫోక మిస్ అవకుండా చేస్తుంది. అందుకే రోజు ఒక కొత్త అవతారంలో కనిపిస్తుంది. గ్లామర్ షోలో తనకంటూ ఒక ప్రత్యేక ఉందంటూ ఆమె చేస్తున్న స్కిన్ షో చూస్తేనే అర్ధమవుతుంది. మడి కట్టుక్ కూర్చుంటే అవకాశాలు కష్టమే అందుకే గ్లామర్ గేట్లు పూర్తిగా ఎత్తేసి తన అందాలతో అలరించేస్తుంది